నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
శుక్రవారం | 31 మే 2024 పేజీలు 8

## జూన్ 4న ఓట్ల లెక్కింపు ప్రక్రియకు అన్ని ఏర్పాటు పూర్తి

- ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం
- రాయలసీమ యూనివర్సిటీ ప్రాంగణంలో 144 సెక్షన్ అమలు
- ర్యాలీ, విజయోత్సవాలకు అనుమతి లేదు
- కౌంటింగ్, ఏజెంట్లు, సిబ్బందికి ఐడెంటిటీ కార్డులు తప్పనిసరి
- జిల్లా కలెక్టర్ / జిల్లా ఎన్నికల అధికారి డా జి.సృజన



మాట్లాడుతున్న కలెక్టర్ సృజన

**కర్నూలు, మేజర్ న్యూస్ ప్రతినిధి :** రాయలసీమ యూనివర్సిటీలో జూన్ 4న ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని, ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు కార్యక్రమం ప్రారంభమైన అర గంట సాగుతుందని అనంతరం 8.30 గంటలకు ఈవిఎమ్ కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్‌డా జి.సృజన పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో కౌంటింగ్ ఏర్పాట్లపై మీడియా ప్రతినిధులతో ఆమె ప్రెస్ కాన్ఫరెన్స్ మిగతా 2లో

# అభ్యర్థుల మార్పు ఎవరికి లాభం?

- పలు నియోజకవర్గాల్లో అభ్యర్థులను మార్చేసిన వైకాపా, తెదేపా
- సుదీర్ఘ రాజకీయ చరిత్ర ఉన్న కుటుంబాలకూ దక్కని టికెట్లు
- వ్యక్తి ప్రాధాన్యత ఉన్న జిల్లాలో సరికొత్త నిర్ణయాలు
- కోట్ల సుజాతమ్మ, కెఇ ప్రభాకర్‌లకు టికెట్ ఇవ్వని తెదేపా
- మంత్రి గుమ్మనూరును కాదనుకున్న వైకాపా
- సీనియర్ ఎమ్మెల్యే ఎర్రకోటకూ మొండి చేయి
- మాండ్ర శివానందరెడ్డిని కాదని బైరెడ్డి శబరికి టికెట్
- అయినా నోరెత్తని నేతలు
- మరి ఓటర్లు ఎవరికి అండగా నిలిచారో తేలేందుకు మిగిలింది నాలుగు రోజులే



**కర్నూలు, మేజర్‌న్యూస్‌బ్యూరో :** మునుపెన్నడూ లేని విధంగా ఈ ఎన్నికల్లో రెండు ప్రధాన పార్టీలు రచించిన కొత్త వ్యూహాలు ఏ మేరకు ఫలిస్తాయన్నది మరో నాలుగు రోజుల్లో తేలబోతోంది. వచ్చే నెల 4వ తేదీన ఓట్ల లెక్కింపు జరగబోతోంది. అధికార వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ, ప్రతిపక్ష తెదేపా వ్యక్తి ప్రాధాన్యత ఉన్న ఉమ్మడి కర్నూలు జిల్లాలో అభ్యర్థుల ఎంపికలో కొత్త పుంతలు తొక్కాయి. కొన్ని నియోజకవర్గాల్లో అభ్యర్థులను మార్చేసాయి. సుదీర్ఘ రాజకీయ చరిత్ర ఉన్న కుటుంబాల్లో ఒక్కొక్కరికే టికెట్ ఇవ్వడం ద్వారా మిగతా 2లో

## రమణీయం... కమణీయం
# లక్ష్మమ్మవ్వ రథోత్సవం

- లక్ష్మమ్మవ్వ నామస్మరణంతో మారుమ్రోగిన దేవాలయం
- అవ్వ దర్శనంలో నూతన జంటలు
- భక్తుల సందడి
- రథోత్సవంలో ప్రముఖులు



రథోత్సవం వద్ద కలశాలతో మహిళలు



పల్లకీలో అమ్మవారు

**ఆదోని, మేజర్‌న్యూస్ :** ఆదోని పట్టణంలో వెలసిన లక్ష్మమ్మవ్వ జాతర అంగరంగ వైభవంగా నిర్వహించారు. గురువారం అమ్మవారి 92వ రథోత్సవం సందర్భంగా అమ్మవారిని ప్రత్యేక పూలతో అలంకరించి కుంకుమార్చన, మహామంగళహారతి వంటి వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అవ్వ రథోత్సవం కనులారా తిలకించేందుకు వెయ్యి కళ్లతో మిగతా 6లో

## బెట్టింగుల జోరు ..
# అభ్యర్థుల్లో హుషారు

- గెలుపు నాదంటే.. నాది
- స్థానిక గెలుపే కాదు.. సీఎం ఎవరిన్నది కూడా పందెం
- చేతులు మారుతున్న కోట్ల రూపాయలు
- సరిహద్దు రాష్ట్రాల్లోనూ పందెం కోళ్ళు

**ఎమ్మిగనూరు మేజర్ న్యూస్ ప్రతినిధి :** వారం రోజుల క్రితం ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ ముగిసింది.. ఇంత లోపు భారత దేశంలో ఎన్నికలు వేడి పుట్టుకొచ్చింది.. ఎన్నికల్లోపార్టీ అభ్యర్థులగెలుపునుండి ముఖ్యమంత్రి సీటు ఎవరన్నది కాయ్ రాజా కాయంటూ పందెం కోళ్ళు పరిగెత్తుతున్నాయి.. కోట్ల రూపాయలు చేతులు మారుతున్నాయి.. స్థానిక నేతలు మా పార్టీ అభ్యర్థి గెలుస్తాడంటే.. ఏది లేదు



మా పార్టీ అభ్యర్థి గెలుస్తాడంటూలక్షల్లో పందెం వేసుకుంటున్నారు.. దీంతో కోట్ల రూపాయలు చేతులు మారుతున్నాయి.. వారిలో ఉన్న హుషారును చూసి.. ఎన్నికల బరిలో నిలబడిన మిగతా 2లో

## సమరం ముగిసింది...
# గెలుపుపై ఉత్కంఠత

- శ్రీశైలం గడ్డా... ఎవరికి అడ్డా
- ఎన్నికల లెక్కింపు కోసం ఎదురు చూపులు
- గెలుపు మాదే అంటూ ఎవరి ధీమాలో వారు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల సమరం ముగిసింది. ఇరుపార్టీలకు చెందిన నాయకులు ఎంతో వ్యయ ప్రయాసాలు పడి ఎట్టకేలకు ఎన్నికల పర్వం ప్రశాంతంగా ముగించారు. ఓటర్ల మెప్పు కోసం నాయకులు పడని పాట్లు లేవు, ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ఓటింగ్ చివరి గంట వరకు నాయకులు తహ తహ లాడిపోయారు. హమ్మయ్యా ఎన్నికల ముగిశాయి అనుకొని ఊపిరి పీల్చుకొనే లోగా గెలుపుపై అటు భ్యర్థుల్లో ఇటు కింది స్థాయి నాయకుల్లో తీవ్ర ఉత్సంఠత చోటుచేసుకొంది. ఓటింగ్ ముగిసింది ఇక మిగిలింది కౌంటింగే అంటూ జూన్ 4వ తేది కోసం మిగతా 2లో

# అభ్యర్థులు మార్పు ఎవరికి లాభం?

(మొదటిపేజీ తరువాయి)

కొంత మందికి తెదేపా అనధికారిక రిటైర్‌మెంట్ ఇచ్చేసింది. ఉమ్మడి కర్నూలు జిల్లా రాజకీయరంగంలో రాజకీయ పార్టీలు ఇంతలా సాహసం చేయడం ఇదే ప్రధమమని అనాలి. రాజకీయ చిత్రపటం నుండి కొందరిని తొలగించడం రాయలసీమ రాజకీయాల్లో కొత్త అనుభవం. రాజకీయపార్టీలు కఠినమైన నిర్ణయం తీసుకున్నా నేతలు మౌనంగా ఆ నిర్ణయాలను అంగీకరించడం మరింత విశేషమనే చెప్పాలి. తాజా ఎన్నికల్లో ఆయా రాజకీయపక్షాలు తీసుకున్న సరికొత్త నిర్ణయాలు ఎలాంటి ఫలితాలను అందించబోతున్నాయనేది చర్చనీయాంశంగా మారింది.

తెలుగుదేశం పార్టీ కొందరికి అనధికారికంగా రిటైర్‌మెంట్ ఇచ్చేస్తే...అధికార వైకాపా తానూ తక్కువ కాదన్నట్లుగా మంత్రి గుమ్మనూరుకు టికెట్ ఇవ్వలేదు. ఆయన స్థానంలో విరూపాక్షికి టికెట్ ఇచ్చింది. కర్నూలు ఎంపి సంజీవ్‌కుమార్‌కు మొండి చేయి చూపించింది. కర్నూలు ఎంపి అభ్యర్థిగా కెఎంసి మేయర్ బివై రామయ్యను తెరమీదకు తెచ్చింది వైకాపా. జిల్లా పార్టీ అధ్యక్షునిగా కూడా ఉన్న ఆయన స్థానంలో కురువ సామాజిక వర్గానికి చెందిన కార్పొరేటర్ సిత్రా సత్యనారాయణమ్మను జిల్లా పార్టీ అధ్యక్షురాలిగా నియమించింది.

కర్నూలు ఎమ్మెల్యేగా పోటీ చేయాలని ఆశించి ఐదేళ్లు కష్టపడ్డ ఎస్వీ మోహన్‌రెడ్డి, సిట్టింగ్ ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్‌ను కాదు పొమ్మంది. ఐఏఎస్ అధికారిగా పని చేస్తున్న ఇంతియాజ్ బాషను కర్నూలు అభ్యర్థిగా ఎంపిక చేసింది. జిల్లా పార్టీ అధ్యక్ష స్థానాన్ని ఆశించిన ఎస్వీ మోహన్‌రెడ్డిని దానికీ దూరం చేసింది. ఎమ్మిగనూరులో సీనియర్ ఎమ్మెల్యే ఎర్రకోట కేశవరెడ్డిని కాదని మాజీ ఎంపి బుట్టా రేణుకను తెరమీదకు తెచ్చింది. నందికొట్కూరులో సిట్టింగ్ ఎమ్మెల్యే ఆర్థర్‌ను కాదని కడప జిల్లాకు చెందిన డాక్టర్ దారా సుధీర్‌ను రంగంలోకి తెచ్చింది. కోడుమూరులోనూ సిట్టింగ్ ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ స్థానంలో డాక్టర్ ఆదిమూలపు సతీష్‌కు టికెట్ ఇచ్చింది. ఇన్ని మార్పులు మునుపెన్నడూ చోటు చేసుకోలేదు.

తెలుగుదేశం పార్టీ కూడా చాలా మార్పులు చేసింది. ఐదేళ్లుగా ఆలూరు నియోజకవర్గంపై దృష్టి సారించి పోరాడిన కోట్ల సుజాతమ్మకు టికెట్ ఇవ్వలేదు. ఇంటికి ఒక్కరికే టికెట్ అన్న పేరు మీద ఆమెను ఈ ఎన్నికలకు దూరం చేసింది తెదేపా. మంత్రి గుమ్మనూరు అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపిస్తూ ఆయనకు వ్యతిరేకంగా నిర్వహించిన కార్యక్రమాలన్నింటిని సుజాతమ్మ ముందుండి నడిపించారు. మంత్రిగా ఉన్నన్నాళ్లూ ఆయనపై అవినీతి ఆరోపణలు చేస్తూ వచ్చిన తెదేపా ఎన్నికల ముందు ఆయనకు పచ్చ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించింది. పక్క జిల్లాలో టికెట్ ఇచ్చింది. మాజీ మంత్రి కెఇ ప్రభాకర్‌కు కూడా మొండి చేయి చూపించింది తెదేపా. ఈ ఎన్నికల్లో పోటీ చేసేందుకు తనకు అవకాశం ఇవ్వాలంటూ ప్రభాకర్ ఎన్ని విజ్ఞప్తులు చేసినా ఫలితం లేకపోయింది. పార్టీ మారతానంటూ సంకేతాలిచ్చిన ప్రభాకర్ చివరికి తెదేపాలోనే కొనసాగేందుకు నిర్ణయం తీసుకోవలసి వచ్చింది. 2019 ఎన్నికల్లో మంత్రాలయం నియోజకవర్గంలో వైకాపా అభ్యర్థి బాలనాగిరె డ్డితో పోరాటం చేసి బుల్లెట్ దెబ్బలు తిన్న తిక్కారెడ్డికి టికెట్ నిరాకరించిన తెదేపా ఆయన పార్టీ మారబోతున్నారన్న సంకేతాలు అందడంతో జిల్లా పార్టీ అధ్యక్ష పదవిని కట్టబెట్టింది. కుల సమీకరణల్లో భాగంగా మంత్రాలయం నుండి మాధవరం రాఘవేంద్రరెడ్డి (వాల్మీకి)కి టికెట్ ఇచ్చింది తెదేపా. కోడుమూరులో ఎదురూరు విష్ణువర్ధన్‌రెడ్డి ప్రతిపాదించిన బొగ్గుల దస్తగిరికి టికెట్ ఇచ్చింది. గతంలో ఈ స్థానం నుండి ఐఏఎస్ అధికారి రామాంజనేయులను తెదేపా తెరమీదకు తెచ్చిన విషయం తెలిసిందే. నందికొట్కూరు లోనూ అభ్యర్థిని మార్చింది తెదేపా. మాండ్ర శివానందరెడ్డి ప్రతిపాదించిన జయసూర్యకు టికెట్ ఇచ్చింది. అయితే, నంద్యాల ఎంపి స్థానం ఆశించిన మాండ్రను కాదని కొత్తగా పార్టీలోకి వచ్చిన బైరెడ్డి రాజశేఖరరెడ్డి కుమార్తె బైరెడ్డి శబరికి టికెట్ ఇచ్చింది.

తాజా ఎన్నికల్లో ఈ మార్పులు ఎంత మేరకు లాభించబోతున్నాయన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. కుటుంబ రాజకీయ నేపథ్యం ఉన్న వారిని పక్కన పెట్టి, కొంత మంది సిట్టింగ్‌లను కూడా కాదని నిర్ణయాలు తీసుకున్న రాజకీయ పార్టీలు ఏ మేరకు ఫలితాన్ని సాధించబోతున్నాయన్నది మరో నాలుగు రోజుల్లో తేలిపోతుంది. వైకాపా, తెదేపా తీసుకున్న నిర్ణయాలకు ఓటర్లు ఏ మేరకు అండగా నిలిచారన్న దానిపై అందరిలోనూ ఉత్కంఠను రేపుతోంది.

### సమరం ముగిసింది...

# గెలుపుపై ఉత్కంఠత

(మొదటిపేజీ తరువాయి)

ఎదురు చూపులు చూస్తున్నారు. రోజులే సంవత్సరాలుగా గడిచే ంత ఉత్కంఠత నాయకులతో పాటు ఓటర్లలో ఉంది. గెలుపు మాదే అంటూ మాదే అని ఎవరీ ధీమాలో వారు చెప్పుకొస్తున్నారు. శ్రీశైలం నియోజకవర్గంలో ఎన్నికల లెక్కింపు ఎప్పుడు వస్తుందా అని ఎదురు చూపులు చూస్తు ఎక్కడ చూసినా చర్చలు సాగుతున్నాయి. లెక్కింపు ఏఊరు ఎంత మెజార్టీ, ఏ పార్టీ ఎంత మెజార్టీ వస్తుందో అని కాకిలెక్కలు కడుతూ కౌంటింగ్ కోసం ఉత్కంఠతగా ఎదురు చూస్తున్నారు. శ్రీశైలం నియోజవకర్గంలో కొలువైన శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల ఆశీస్సులు ఎవరికి లభిస్తాయో, ప్రజల ఆదరణ ఎవరికి ఉంటుందో ఎటూ తేల్చలేని స్థితిలో అటు నాయకులు, ఇటు ప్రజలు సతమతమవుతున్నారు. శ్రీశైలం గడ్డా మాదే అడ్డా అంటూ ఇరు పార్టీలకు చెందిన నాయకులు ధీమా వ్యక్తం చే స్తుంటే రాజకీయం పరిస్థితులు వేడెక్కాయనే చెప్పవచ్చు. ఎన్నడు లేని విధంగా ఓట్ల లెక్కింపు కోసం పనికట్టుకొని ప్రజలు, నాయకులు ఎదురు చూపులు, ఇప్పటికే అక్కడక్కడ బెట్టింగ్ కాస్తు పందెకోళ్ళల సై అంటే సై అంటూ పందె కాస్తున్నారు. వేడెక్కిన రాజకీయాలతో ఏమి జరుగుతుందో అనే ఆందోళన అటు ప్రజల్లో ఇటు పోలీసు అధికారుల్లో లేకపోలేదు. అందుకు అనుగుణంగా పోలీసు అధికారులు గట్టిబందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. కేంద్ర బలగాలతో కౌంటింగ్ కేంద్రం వద్ద భారీ బందోబస్తు ఏరాపటు చేస్తు ఎలాంటి అల్లర్లు, అవాంచనీయ సంఘటనలు జరుగకుండా చర్యలు తీసుకుంటున్నామని చెబుతున్నారు. సమస్యాత్మక గ్రామాల్లో పోలీసుల కవాతు నిర్వహిస్తు ఎన్నికల లెక్కింపుల్లో గెలుపు ఎవరిదైనా సంబరాలు చేయరాదని, బాణ సంచా కాల్చరాదని, ఊరేగింపులు చేయరాదని అలా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరికలు జారి చేస్తున్నారు. శ్రీశైలం గడ్డపై ఏ పార్టీ జెండాను ఎగురవేయనుందో అని అందరిలో నెలకొన్న ఉత్కంఠతకు తెరపడాలంటే జూన్ 4వ వరకు వేచి చూడాల్సిందే మరీ.

# బెట్టింగుల జోరు.. అభ్యర్థుల్లో హుషారు

(మొదటిపేజీ తరువాయి)

అభ్యర్థులు గెలుపు నాదంటే నాదంటూ సంబరపడిపోతున్నారు.. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో ముఖ్యమంత్రి కుర్చీపై సరిహద్దు రాష్ట్రాల్లో కూడా పందెం కోళ్ళుదూసుకు వస్తున్నాయి.. దీంతో అంతర్రాష్ట్ర పందాలు రూపొందుకున్నాయి.. ఆన్లైన్ బెట్టింగ్ల జోరు మీద ఉంది.. వారి బెట్టింగుకు ఎన్నికల తుది ఫలితాలు జూన్ నెల నాలుగో తేదీన వెలబడునున్న నేపథ్యంలో కర్నూలు పార్లమెంటు పరిధిలో పత్తికొండ, ఆదోని ఆలూరు, ఎమ్మిగనూరు, మంత్రాలయం, కోడుమూరుతో పాటు జిల్లా కేంద్రం కర్నూలు నందు ప్రధాన వైసిపి టిడిపి అభ్యర్థుల మధ్య రసవత్ర పోటీ ఉందని ఆయా పార్టీ కార్య కర్తలు నేతలు వారి అభ్యర్థులను గెలుపు దిశగా ఉంచామంటూ పందెం వేసుకునేందుకు దూసుకు వెళ్తున్నారు.

కర్ణాటక సరిహద్దు నియోజకవర్గాలైన ఎమ్మిగనూరు, మంత్రాలయం, ఆలూరు, ఆదోని ప్రాంతాల్లో అంతర్రాష్ట్ర బెట్టింగ్ కొనసాగుతూ వస్తుంది. ఎమ్మిగ నూరు నియోజకవర్గంలో నందవరము, ఎమ్మిగనూరు గోనెగండ్ల మండలాలతోపాటు తెలంగాణ సరిహద్దుగా ఉన్నజోగులాంబ గద్వాల, నుండి హైదరాబాద్ వరకు బెట్టింగులు పాకిపోయ్యాయి. అభ్యర్థు లకు భవితవ్యం మరో ఐదు రోజుల్లో తెలనున్న నేపథ్యంలో మరింత బెట్టింగ్ జోరు కొనసాగుతుందో అంతు పట్టడం లేదు.. అధికార వైసిపిలో జగనన్న చేసిన సంక్షేమం మా గెలుపుకు ప్రధాన భూమిక పోషిస్తుందని అభ్యర్థులు ధీమాగా ఉన్నారు. ఇంతటి సంక్షే మం అందుకున్న ప్రజలు మరోమారు ఓటు రూపేనా ఆశీర్వదిం చారని మా ఓటమికి తావు లేదంటున్నారు.. టిడిపి అభ్యర్థుల్లో ఉద్యో గులంతా చంద్రబాబుకు జై కొట్టడమే కాక.. ప్రజా వ్యతిరేక ఓటు చాలా ఉన్న నేపథ్యంలో చంద్రబాబు అందించే సూపర్ సిక్స్ పథకా లకు ఆకర్షితులయ్యారని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలో టీడీపీ అభ్యర్థులు గెలుపు పైఆసక్తిగా ఉన్నారు.. ఇటు రెండు పార్టీల్లో కనపడుతున్న అభ్యర్థుల ఆసక్తిని చూసి.. కింది స్థాయి నాయకులు కార్యకర్తలు బెట్టింగులకు ఊతమిస్తున్నారు. ముఖ్యంగా కర్నూలు జిల్లా కేంద్రంలో టిడిపి వైసిపి హెూరా హెూరీగా తలబడ్డాయని ఇక్కడ గెలుపు ఛాన్స్ ఫిఫ్టీ ఫిఫ్టీ అంటున్నారు.. అలాగే ప్రధానంగామాజీ మంత్రి స్వర్గీయ బీవీ మోహన్ రెడ్డి తనయుడు బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి పై అనూహ్యంగా వైకాపా అభ్యర్థిగా చేనేత మహిళా బుట్టా రేణు కను బరిలో దించి బీసీ సామాజిక వర్గం ఓట్లను వైసిపి గాలం వేసే ప్రయత్నం చేసింది.. ఇది ఏ మేరకు వైసిపి అందిపుచ్చుకుంది అంటే.. నాలుగో తేదీ వరకువేసి చూడాలి. అయితే నిన్న మొన్నటి వరకు లెక్కలు తెలుసుకున్నపార్టీ నాయకులు ఆ అభ్యర్థి వైఖరి పట్ల బెట్టింగ్ లో ఊపును తగ్గించుకున్నారు అంటే ఎమ్మిగనూరులో గెలుపు ఎవరన్నది తేలిపోయినదే అని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.మంత్రాలయంలో ఈసారి వైకాపా జెండా ఎగరవేస్తే వరుసగా నాలుగో విజయం బాలన్న చేతికి చేరుతుంది. ఇక ఆదోనిలో హ్యాట్రిక్ సాధించేందుకు సాయన్నవిశ్వ ప్రయత్నాలు చేశారు. అక్కడ కూటమి సీట్ల పంపకాల్లో బిజెపి నుండి పార్థసారథి రంగంలో దిగారు.. అసలే మత కలహాలకు పెట్టింది పేరుగా ఉన్న అక్కడ భాజపా గెలుపు సాధించడం కష్ట సాధ్యంగా కనిపిస్తుంది.. ఇలాంటి చోట కూడా బెట్టింగ్లో జోరుమీద వుంది అంటే చూడాలి ఎంత ఫీవర్ పట్టు కుందని అర్థం అవుతుంది. ఆలూరు, పత్తికొండ కోడుమూరు లలో కూడా పందాలు జోరు గా వున్నాయి.. అభ్యర్థుల గెలుపు.. రాజకీయాల శాసించే ఎన్నికల్లోగెలుపు ఎవరిదైనా.. సీఎం సీటు ఎవరికైనా మధ్యలో లక్షల పోగొట్టుకునేది మాత్రం.. ఒక అభిమానం.. ఒక ఆత్రుత... అనేది మాత్రం తెలిసిన విషయం..

# జూన్ 4న ఓట్ల లెక్కింపు ప్రక్రియ అన్ని ఏర్పాటు పూర్తి

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కర్నూలు జిల్లాకు సంబంధించిన 8 అసెంబ్లీ నియోజకవర్గాల కౌంటింగ్ హాల్స్ రాయలసీమ యూనివర్సిటీ లోని ఇంజనీరింగ్, లైబ్రరీ, లైఫ్ సైన్స్ బ్లాక్ లలో ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఇంజనీరింగ్ బ్లాక్ లో ఎమ్మిగనూరు, పాణ్యం, కోడుమూరు, ఆలూరు అసెంబ్లీ నియోజకవర్గాలకి సంబంధించిన కౌంటింగ్ హాల్ లు, లైఫ్ సైన్స్ బ్లాక్ లో కర్నూలు, ఆదోని అసెంబ్లీ నియోజకవర్గాలకి సంబంధించిన కౌంటింగ్ హాల్ లు, లైబ్రరీ బ్లాక్ లో మంత్రాలయం, పత్తికొండ అసెంబ్లీ నియోజకవర్గాలకి సంబంధించిన కౌంటింగ్ హాల్ లు ఉంటాయన్నారు. కర్నూలు పార్లమెంట్ కి సంబంధించిన పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు లైఫ్ సైన్స్ బ్లాక్ లో జరుగుతుందన్నారు. పాణ్యం, కర్నూల్ అసెంబ్లీ నియోజకవర్గాలకు ఎక్కువ సంఖ్య లో పోస్టల్ బ్యాలెట్ లు ఉన్నందున ఎన్నికల కమిషన్ అనుమతితో ప్రత్యేక గదులలో పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాయలసీమ యూనివర్సిటీలో అసెంబ్లీ, పార్లమెంట్, పోస్టల్ బ్యాలెట్ కి సంబంధించి మొత్తం 3 బ్లాక్ లలో 19 హాల్ లో కౌంటింగ్ జరుగుతుందని, అందుకు సంబంధించిన అదనపు టేబుల్స్, అదనపు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారుల కొరకు గత వారంలోనే ఎన్నికల కమిషన్ నుండి అనుమతులను తీసుకోవడం జరిగిందన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఎన్ని టేబుల్స్ మీద జరిగితే, సంబంధిత టేబుల్స్ కి అంతమంది ఎఆర్ఓలు ఉంటారన్నారు. రాయలసీమ యూనివర్సిటీ లో మొత్తం 35 టేబుల్స్ మీద పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు జరుగుతుందని, అందువల్ల 35 మంది ఎఆర్ఓ లను కూడా సిద్ధం చేసుకోవడం జరిగిందన్నారు. కర్నూలు పార్లమెంట్‌లో ఉండే అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి 17 నుండి 21 రౌండ్ల లలో కౌంటింగ్ జరుగుతుందని, అందులో మంత్రాలయం 17 రౌండ్ల లో కౌంటింగ్ ప్రక్రియ పూర్తి అవుతుందన్నారు. ఆలూరు నియోజకవర్గంలో 21 రౌండ్లలో , పాణ్యం నియోజకవర్గంలో 26 రౌండ్లలో కౌంటింగ్ ప్రక్రియ పూర్తి అవుతుందన్నారు.పాణ్యం అసెంబ్లీ నియోజకవర్గం లో రౌండ్ లు ఎక్కువగా ఉన్నందున సాయంత్రం 5.30 గంటలకు ఫలితాలు రావొచ్చన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లు లెక్కించుటకు సాయంత్రం 5 గంటలవుతుందనే అంచనా వేసుకోవడం జరిగిందని, ఆ విధంగా చేసేందుకు శిక్షణ తరగతులను కూడా ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు కచ్చితంగా యాదృచ్ఛికంగా ఎంపిక చేయబడిన 5 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన వివి ప్యాట్ స్లిప్ లను కౌంట్ చేయాల్సి ఉంటుందని తెలిపారు. పలు కారణాలతో ఏ పోలింగ్ కేంద్రంలో సమస్య ఉంటే సంబంధిత పోలింగ్ కేంద్రం యొక్క వివి ప్యాట్ స్లిప్ లను లెక్కించాల్సి వస్తుందని, అటువంటి సందర్భాలలో ఎన్నికల కమిషన్ గైడ్లైన్స్ ప్రకారం వివి ప్యాట్ స్లిప్ కౌంట్ ఫైనల్ గా తీసుకోవాల్సి వస్తుందన్నారు. ఈవిఎమ్ కౌంటింగ్ కి సంబంధించి ప్రతి టేబుల్ కి కౌంటింగ్ సూపర్వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్, మైక్రో అబ్జర్వర్ లు ఉంటారని, పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ కి సంబంధించి ప్రతి టేబుల్ కి కౌంటింగ్ సూపర్వైజర్, 2 కౌంటింగ్ అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్ లు ఉంటారన్నారు. రిజర్వుడు తో కలిపి సుమారుగా 1100 మంది సిబ్బందిని గుర్తించడం జరిగిందని, ఇందులో 75 శాతం మంది గెజిటెడ్ అధికారులని, వారికి శిక్షణ తరగతులు కూడా నిర్వహించడం జరిగిందన్నారు. ఇప్పటివరకు కౌంటింగ్ సిబ్బందికి రాండమైజేషన్ నిర్వహించి కౌంటింగ్ సూపర్వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్ గా ఎవరు విధులు నిర్వహిస్తారనే విషయం చెప్పడం జరిగిందని, వారికి మరల రెండవ సారి శిక్షణ కార్యక్రమం రేపు నిర్వహించే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కౌంటింగ్ సిబ్బంది లో ఎవరికి ఏ నియోజకవర్గ%శీ% కేటాయించామనే విషయం అబ్జర్వర్ల సమక్షంలో ఈ నెల 2 లేదా 3 వ తేదీలలో నిర్వహించే రాండమైజేషన్ ప్రక్రియలో తెలుస్తుందని, అదే విధంగా 4వ తేది ఉదయం 5.30 గంటలకు వారిని ఏ టేబుల్ కి కేటాయించామనే విషయం తెలుస్తుందన్నారు. రాయలసీమ యూనివర్సిటీలో కౌంటింగ్ హాల్లో చేయాల్సిన కౌంటింగ్ ఏర్పాట్లన్నీ పూర్తి చేయడం జరిగిందని, అదే విధంగా కౌంటింగ్ సెంటర్ బయట చేయాల్సిన బ్యారికేడింగ్ పనులు, ఫుడ్ కౌంటర్, మొబైల్ డిపాజిట్ కౌంటర్, ఏజెంట్ ఐడెంటిఫికేషన్ సెంటర్, మొబైల్ టాయ్లెట్ లాంటి పనులన్నీ కూడా పూర్తి చేయడం జరిగిందన్నారు. కౌంటింగ్ ఏజెంట్లు,సిబ్బంది కౌంటింగ్ వద్దకు మొబైల్ ఫోన్స్ తీసుకొని రాకూడదని, ఒకవేళ తీసుకుని వస్తే వాటిని మొబైల్ డిపాజిట్ సెంటర్లో డిపాజిట్ చేసి కౌంటింగ్ హాల్ లోకి రావాల్సి ఉంటుందన్నారు. అదే విధంగా ఐడెంటిటీ కార్డులు కూడా తీసుకొని రావాలని, లేకుంటే లోపలికి అనుమతి లేదన్నారు. మీడియా ప్రతినిధులకు రాయలసీమ యూనివర్సిటీ లోని ఇండోర్ స్టేడియం లో మీడియా సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని , ఎన్నికల కమిషన్ గైడ్లైన్స్ ప్రకారం మీడియా సెంటర్ కి అవసరమైన అన్ని రకాల సదుపాయాలను కల్పించామని తెలిపారు. అదే విధంగా ప్రతి నియోజకవర్గ%శీ% నుండి రౌండ్ వారిగా వివరాలను ఇచ్చేందుకు గాను ఒక రిప్రెసెంటేటివ్ ను నియమించడం జరిగిందన్నారు. కౌంటింగ్ హాల్ లో కౌంటింగ్ సిబ్బంది తో పాటు అభ్యర్థి లేదా చీఫ్ ఎలక్షన్ ఏజెంట్ ఉండచ్చునని, మిగిలిన ఏజెంట్ లు బ్యారికేడింగ్ కు అటువైపు కూర్చోవచ్చునన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియకు ఎవరు అంతరాయం కలిగించ కూడదని హెచ్చరించారు.ఈ సమావేశంలో అసిస్టెంట్ ట్రైని కలెక్టర్ చల్లా కళ్యాణి, సమాచార పౌర సంబంధాల అధికారి జయమ్మ, బిసి సంక్షేమ అధికారి వెంకటలక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# సీఐటీయూ 54వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**నంద్యాల రూరల్, మేజర్‌న్యూస్:** సీఐటీయూ 54వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నంద్యాల పట్టణంలోని గాంధీచౌక్ సెంటరు, మున్సిపల్ కార్యాలయం వద్ద అదే విధంగా రైల్వే స్టేషన్ తదితర చోట్ల సీఐటీయూ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు తోట మద్దులు, పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ తదితరులు పట్టణంలోని పలుచోట్ల జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1970 పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని కలకత్తాలో సీఐటీయూ రాజకీయ సిద్ధాంతాన్ని కాపాడుకోవడం కోసం దేశంలో ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ, సరళీకరణ విధానాలను ఎప్పటికప్పుడు వ్యతిరేకిస్తూ ప్రజల తరుపున పోరాటం చేయడంలో సీఐటీయూ ముందుందన్నారు. నాటి నుండి నేటివరకు కార్మిక రాజ్యస్థాపన కోసం కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం ఎన్నో రాజీలేని పోరాటాలను సీఐటీయూ చేసిందన్నారు. దేశంలోని కార్మికులను సంఘటితం చేయడంలో సీఐటీయూ పాత్ర ఎనలేనిదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడాన్ని ఆపాలని కోరుతూ అదే విధంగా ప్రభుత్వ ఉద్యోగులతో



జెండా ఆవిష్కరిస్తున్న దృశ్యం

చలగాటమాడితే సహించేది లేదని ప్రతి కార్మికునికి కూడు, గూడు, గుడ్డ విద్య, వైద్యాన్ని సమానంగా అందించేందుకు అదే విధంగా కార్మిక రాజ్య స్థాపనే ధ్యేయంగా సీఐటీయూ ప్రజల తరుపున పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సుబ్బారావు, భాస్కరాచారి, కరీముల్లా, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాల చరిత్రను ఆన్‌లైన్‌లో నమోదు చేయండి

## – డిప్యూటీ కమిషనర్ పట్టెం గురుప్రసాద్



సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ కమిషనర్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్:** జిల్లాలోని ఆలయాల చరిత్రకు సంబంధించిన వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని రాయలసీమ జోన్ డిప్యూటీ కమిషనర్ పట్టెం గురు ప్రసాద్ అన్నారు. గురువారం నంద్యాల జిల్లా దేవాదాయ శాఖ కార్యాలయంలో డీఈఓ సీతా మోహన్ ఆధ్వర్యంలో జిల్లాలోని ఆలయాల ఈఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గురు ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వుల మేరకు ఆలయాల చరిత్రకు సంబంధించిన వివరాలను కొసనీర్‌లో తెలిపిన విధంగా ఆన్‌లైన్‌లో జూన్ 2వతేదీ లోపు పూర్తి చేయాలన్నారు. ఆలయాలలో ఏదైనా సమస్యలుంటే తమ దృష్టికి వెంటనే తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారానికి తప్పక కృషి చేస్తానని డీసీ అన్నారు. ఆలయాలలో దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా త్వరగా దర్శనం జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి ఆలయ ఆవరణంలో దేవతా వృక్షాలు తప్పక నాటాలన్నారు. ధర్మతోపు, ధర్మచెరువు, గ్రామ దేవత భూముల వివరాలను సేకరిస్తున్నామన్నారు. ఆ భూములకు జియో ట్యాగింగ్, 43 రిజిష్టర్ పూర్తిచేసి కమిషనర్ కార్యాలయానికి పంపించాలని కమిషనర్ సూచించారన్నారు. ఈ సమావేశంలో కర్నూలు డీసీ కార్యాలయం సూపరింటెండెంట్ తిరుమల రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ వన్నూరు స్వామి, నంద్యాల, ఆళ్లగడ్డ, ఆత్మకూరు, వెలుగోడు, అవుకు, బేతంచర్ల, పాణ్యం, నందికొట్కూరు తదితర ఆలయ ఈఓలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మద్దిలేటిస్వామి వార్షికోత్సవం



పూజలందుకుంటున్న శ్రీమద్దిలేటిస్వామి

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కన్నపకుంట గ్రామంలో గురువారం మద్దిలేటి స్వామి వార్షికోత్సవ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మద్దిలేటిస్వామి, అమ్మవార్లకు పూలతో అలంకరణ చేసి గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ధర్మకర్త కన్నపకుంట మధుసూదనరెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మద్దయ్య, చంద్రశేఖర్, శ్రీరాములు, సూరి తదితరులు పాల్గొన్నారు.

# 4న వారపుసంత మార్కెట్ బంద్

## కోసిగిలో 144 సెక్షన్ అమలు – అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు

**కోసిగి, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన కోసిగిలో మంగళవారం జరుగబోయే సంతమార్కెట్ బంద్ చేస్తున్నట్లు సిఐ ప్రసాద్, పంచాయితీ కార్యదర్శి తిరుమలరెడ్డి తెలిపారు. రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు 4వ తేదీన వెలవడుతున్నట్లు వారు తెలిపారు. దీనిలో భాగంగానే కోసిగిలో 144సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. కావున ప్రతి మంగళవారం జరిగే సంతమార్కెట్, మద్యం దుకాణాలు, మాంసం దుకాణాలు, ఎలాంటి విక్రయాలు చేపట్టరాదని ఆదేశించారు. అలాగే ఎవరైనా అల్లర్లు సృష్టిస్తే వారిపై కఠినచర్యలు తప్పవని సిఐ ప్రసాద్ తెలిపారు. కావున వ్యాపారస్తులు, దుకాణదారులు సహకరించాలని కోరారు.



మాట్లాడుతున్న తిరుమలరెడ్డి

## గ్రంథాలయంలో కొనసాగుతున్న వేసవి శిక్షణా తరగతులు

**బనగానపల్లెరూరల్,న్యూస్ :** బనగానపల్లె పట్టణంలోని గ్రంథాలయశాఖ నందు వేసవి శిక్షణా తరగతులు కొనసాగుతున్నాయి. అందులో భాగంగా పిల్లలకు కథల పుస్తకాలు చదివించడం, వినిపించడం, వారి మనో వికాస అభివృద్ధికి పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలని ఉపా . ధ్యాయులు హుసేన్ తెలియజేశారు. అలాగే శివరాం పిల్లలకు ఇంగ్లీషుపై పటుత్వం సాధించాలని ఉచితంగా గ్రామర్ బోధించారు. గ్రంథాలయంలో జరుగుతున్న వేసవి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ అధికారి జలాల్ బషీర్ అహ్మద్ తెలిపారు.

# క్రైమ్ స్పాట్

## 60 మద్యం బాటిళ్లు పట్టివేత

**చాగలమర్రి, మేజర్ న్యూస్:** 60 మద్యం బాటిల్స్ ను స్వాధీనం చేసుకొని ఓ వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు ఎస్సై రమణయ్య తెలిపారు. స్థానిక పోలీసులు తెలిపిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రమైన చాగలమర్రి పట్టణంలోని రికెస్ట్ స్టాఫ్ వద్ద గురువారం వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో మండలం లోని గొడిగనూరు గ్రామానికి చెందిన పగిడాల సత్యనారాయణ వాహనాన్ని తనిఖీ చేయగా , అక్రమంగా తరలిస్తున్న 60 మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకొని,కేసు నమోదు చేసి ద్విచక వాహనాన్ని సీజ్ చేసినట్లు ఎస్ఐ వివరించారు.

## రోడ్డుప్రమాదంలో వ్యక్తి మృతి

**కోసిగి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని దొడ్డిబెళగళ్ గ్రామానికి చెందిన హరిజన అడివప్ప రోడ్డు ప్రమాదానికి గురై మృతిచెందారు. బుధవారం కోసిగిలోని ఓ కట్టెల వ్యాపారస్తుడితో రాత్రి 8 గంటల వరకు పనులు చేసుకొని తన స్కూటర్‌పై స్వంత గ్రామానికి వస్తుండగా దొడ్డిబెళగల్ గ్రామ సమీపంలో స్కూటర్‌పై నుండి కిందికి పడిపోయి బలమైన గాయాలైయ్యాయి. తలకు కాళ్ళకు బలమైన గాయాలు కావడంతో తీవ్ర రక్తస్రావం జరిగి అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి భార్య ఈరమ్మ తనభర్త ప్రమాదవశాత్తు, లేకుంటే హత్య చేశారా..? అనే అనుమానంతో పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తున్నట్లు తెలిపారు. ఆయనకు ఇద్దరు కుమారులు, ముగ్గురులు కూతుర్లు కలరు.



మృతిచెందిన అడివప్ప(ఫైల్‌ఫోటో)

## బైక్ దొంగ అరెస్ట్

### 5 మోటార్ సైకిల్లు స్వాధీనం

**కర్నూల్ క్రైమ్, మేజర్ న్యూస్ :** నగరంలోని పలు ప్రాంతాలలో బైక్ దొంగతనాలకు బైక్ దొంగల అరెస్ట్ చేసి అతని వద్ద నుండి 5 మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నట్లు నాలుగో పట్టణ సిఐ శంకరయ్య తెలిపారు. నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్ సి.ఐ శంకరయ్య కు రాబడిన సమాచారం మేరకు యస్.ఐ. పి.మోహన్ కిషోర్ రెడ్డి తమ సిబ్బందితో కలసి కర్నూల్ లోని సంతోష్ నగర్ బ్రిడ్జి దగ్గర గురువారం మధ్యాహ్నం వాహనాల తనిఖీ చేస్తుండగా హైదరాబాద్ వైపు నుండి బండారు తేజ వయస్సు 19 సం,,లు బండారు రత్నం, అంబేత్కర్ నగర్, యస్.సి కాలనీ, కోడుమూరు టౌన్ చెందిన అతను మోటార్ సైకిల్ ను వేసుకొని వస్తు వుండి పోలీస్ లను చూసి పరిపోవుతుండగా అతడిని అదుపులోకి తీసుకొని బండారు తేజ నుండి నుండి 5 మోటార్ సైకిల్ లను స్వాధీనం చేసుకుని సదరు వ్యక్తిని అరెస్ట్ రిమాండ్ కు పంపడమైనది ఎస్సై మోహన్ కిషోర్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. 5 మోటార్ సైకిల్ విలువ సుమారు 6,40,000 ఉంటుందని ఎస్ఐ తెలిపారు.

### ఏపిఎస్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడిగా

## ఇమిడి లక్ష్మణ్ సాయినాథ్



రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన లక్ష్మణ్‌సాయినాథ్, డోన్ సభ్యులు

**డోన్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఇమిడి లక్ష్మణ్ సాయినాథ్ ఎన్నికైయ్యారు. ఈ సందర్భంగా గురువారం సాయినాథ్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ గతంలో విద్యార్థి యువజన సమైక్యలో రాష్ట్ర కార్యదర్శిగా పనిచేయడం జరిగిందని, అదే స్ఫూర్తితో నేడు విద్యార్థులు, వారి తల్లిదండ్రుల పక్షాన ఉండి విద్యారంగ సమస్యల పైన నిరంతరం పోరాటం చేసి విద్యార్థుల వారి హక్కుల కోసం పోరాడుతామన్నారు. అలాగే ఏపిఎస్‌ఎస్‌ఎఫ్ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. అదేవిధంగా ఏపిఎస్‌ఎస్‌ఎఫ్ డోన్ మండల కార్యదర్శిగా బెస్త వెంకటేష్, మండల కార్యవర్గ సభ్యులుగా వడ్డే మనోజ్‌కుమార్‌లను ఎన్నుకోవడం జరిగిందన్నారు.

# ప్రభుత్వ జీతం... ప్రైవేట్ సేవలకే అంకితం...

## – మహబూబ్ బాషపై చర్యలు తీసుకోవాలి

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కల్లుదేవకుంట ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో విధులు నిర్వహిస్తున్న డ్రైవర్‌పై చర్యలు తీసుకోవాలని పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి మహేంద్రబాబు, ఏఐఎస్ఎఫ్ జిల్లాసహాయ కార్యదర్శి థామస్‌లు డిమాండ్ చేశారు. గురువారం వారు మాట్లాడుతూ, కల్లుదేవ కుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్న మహబూబ్ బాష గత కొన్ని సంవత్స రాలుగా ఆసుపత్రిలో హాజరు పట్టికలో డ్యూటీ చేస్తు న్నట్లు పేరు ఉంటుంది. కానీ అక్కడ విధులు సక్రమంగా నిర్వహించకుండా ఎమ్మిగనూరు సునీత నర్సింగ్‌హోమ్ లో పని చేస్తుంటాడు. జీతం మాత్రం వేలకు వేలు తీసుకొని ప్రైవేట్ నర్సింగ్ హోమ్‌లో ఎల్లవేళలు అక్కడే ఉంటారు. జిల్లా అధికారులకు పలు మార్లు విన్న వించినా ఆయనను పట్టించుకోవడం లేదన్నారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ రాఘవేంద్రకు వారు వినతిపత్రం సమర్పించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దశలవారిగా ఉద్యమాలు నిర్వహి స్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్, పిడిఎస్‌యు నాయకులు రమేష్, గోవిందు పాల్గొన్నారు.



డిప్యూటీ తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న పిడిఎస్‌యు నాయకులు

సూర్య

శుక్రవారం | 31 మే 2024

# దేవాదాయశాఖ భూముల్లో కాల్వ తవ్వకాలు

## - నిద్రిస్తున్న ఎండోమెంట్ అధికారులు

**బండిఆత్మకూరు, రూరల్ మేజర్‌న్యూస్ :** మండలంలోని ఈర్నపాడు గ్రామానికి సంబంధించిన దేవాదాయశాఖ భూముల్లో కొందరు వ్యక్తులు అక్రమంగా కాలువను లోతుగా తవ్వేశారని పార్నపల్లె, ఈర్నపాడు రైతులు అన్నారు. కాలువలో లోతుగా తవ్వకాలు జరిపి మట్టిని తరలించారనిదీనివల్ల తమ పంట పొలాలకు నీరు అందడానికి అవస్థలు పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని రైతులు వాపోతున్నారు. గత వారం రోజుల నుంచి ఈ తంతు జరుగుతున్నా దేవాదాయశాఖ అధికారులు అటువైపు కన్నెత్తికూడా చూడలేదని కొందరు రైతులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కాలువను పోలీస్ సిబ్బంది పరిశీలించారు. అక్రమంగా లోతుగా తవ్వకాలూ జరపడాన్ని నిర్ధారించారు. తరువాత ఎండోమెంట్ అధికారులు లోతుగా తవ్వకాలూ జరిపిన చోట అక్కడక్కడ మట్టిని వేసి గుంతలను పూడ్చడం జరిగిందని ఈవో నాగప్రసాద్ తెలిపారు.



దేవాదాయ భూముల్లో లోతుగా తవ్విన దృశ్యం

# విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దండి

## - విద్యావేత్త కేవీ సుబ్బారెడ్డి



**కర్నూలు స్పోర్ట్స్ మేజర్ న్యూస్ :** విద్యార్థులను ప్రతిభావంతులు అయిన క్రీడాకారులుగా తీర్చిదిద్దాలని విద్యావేత్త కేవీ సుబ్బారెడ్డి అన్నారు. గురువారం కర్నూల్ నగరంలోని కొండారెడ్డి బ్రిడ్జి వద్ద ఏర్పాటుచేసిన వేసవి టైక్వాండో శిక్షణ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కేవీ సుబ్బారెడ్డి విద్యాసంస్థల అధినేత కెవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ టైక్వాండో శిక్షణ పాల్గొనడం ద్వారా విద్యార్థులకు క్రమశిక్షణ అల పడుతుందన్నారు. విద్యార్థులు క్రమం తప్పకుండా సాధన చేసి మేటి క్రీడాకారులకు రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శిక్షకుల వెంకటేశ్వర్లు సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.



### హనుమంతరావు చౌదరికి

# ఎన్టీఆర్ స్మారక జాతీయ పురస్కారం



**కర్నూలుకల్చరల్, మేజర్‌న్యూస్ :** కళాకారుడు, జిల్లా తెలుగుదేశం పార్టీ సాంస్కృతిక విభాగపు కర్నూలు జిల్లా అధ్యక్షుడైన హనుమంతరావు చౌదరికి ఎన్టీఆర్ స్మారక జాతీయ పురస్కారాన్ని ఎన్టీఆర్ కుమారుడైన మోహనకృష్ణ కుమార్తె నందమూరి కవిత చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నట్లు ఆయన తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా కళామతల్లి సేవ చేస్తూ అనేక అవార్డులను అందుకున్నానని అయితే ఎన్టీఆర్ 101 వ జయంతి సందర్భంగా తనతోపాటు తన భార్య లక్ష్మీ పద్మ చౌదరి తో కలిసి జాతీయ అవార్డును ప్రకటించడం ఆనందదైయకమన్నారు.

### సమస్యాత్మక గ్రామాలలో

# పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయించండి

## టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు తిక్కారెడ్డి వినతి




**కర్నూలు, మేజర్ న్యూస్ ప్రతినిధి :** జూన్ 4వ తేదీన ఎన్నికల ఫలితాలు వెలువడనున్న నేపథ్యంలో జిల్లాలోని కొన్ని సమస్యాత్మకమైన గ్రామలలో అల్లర్లు, గోడవలు జరిగే అవకాశమున్న గ్రామాలలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా తగిన పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయాలని టిడిపి కర్నూలు పార్లమెంట్ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజనను కోరారు.గురువారం కలెక్టరేట్లో జరిగిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో పాల్గొన్న అనంతరం ఆయన కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించినందుకు కలెక్టర్ కి అబినందనలు తెలియజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కర్నూలు పార్లమెంట్ పరిధిలోని పత్తికొండ నియోజకవర్గంలో 17 గ్రామాలు, కోడుమూరు నియోజకవర్గంలో 26, ఎమ్మిగనూరు నియోజకవర్గంలో 16, మంత్రాలయం నియోజకసర్గంలో 7, అలూరు నియోజకవర్గంలో 2, కర్నూలు నియోజకవర్గంలోని 5 ప్రాంతాలు సమస్యాత్మకంగా ఉన్నట్లు ఎన్నికల అధికారికి దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కె.నాగేంద్ర, లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి యల్.వి. ప్రసాద్ లు పాల్గొన్నారు.

# మహానందీశ్వరుని హుండీ ఆదాయం రూ.66.46లక్షలు

**మహానంది, మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహానంది క్షేత్రంలోని హుండీలలో భ క్తులు సమర్పించిన కానుకలు ఆలయ ఈఓ కాపు చంద్రశేఖర్ రెడ్డి పర్యవేక్షణలో లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. గురువారం ఆలయంలోని అభిషేక మండపంలో నిర్వహించిన ఈ లెక్కింపులో ఉభయ దేవాలయంలలోని హుండీల ద్వారా రూ.65,46,755లు రాగా అన్న ప్రసాదం హుండీ ద్వారా రూ.94,915లు, గో సంరక్షణ హుండీ ద్వారా రూ.35,644లు మొత్తం కలిసి రూ.66,46,755లు వచ్చినట్లు ఈఓ తెలిపారు. అలాగే నేపాల్ డాలర్లు రెండు, యూఏఈ ఒకటి, యూఎస్ఐ డాలర్లు మూడు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రూపు దేవాలయంల ఈఓ జనార్ధన్, ఏఈఓలు వై.మధు, వెంకటేశ్వర్లు, సిబ్బంది, భ్రమరాంభిక సేవా సమితి సభ్యులు క్రిష్ణదత్త సాయి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.



మహానంది దేవస్థానంలోని అభిషేక మండపంలో హుండీ లెక్కింపు నిర్వహిస్తున్న దృశ్యం

# యర్రగుడి గ్రామంలో సెల్ టవర్ నిర్మాణం ఆపండి : సర్పంచ్



తహశీల్దార్‌కు వినతీపత్రం అందజేస్తున్న సర్పంచ్ వరలక్ష్మీ

**బనగానపల్లె, మేజర్‌న్యూస్ :** బనగానపల్లె మండల పరిధిలోని యర్రగుడి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న బిఎస్ఎన్ఎల్ సెల్‌ఫోన్ టవర్ నిర్మాణాన్ని ఆపాలని యర్రగుడి గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఆ గ్రామ సర్పంచ్ దోనపాటి వరలక్ష్మి బనగానపల్లె తహశీల్దార్‌కు వినతీపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యర్రగుడి గ్రామంలో సర్వే నెంబరు 99లో మూడు సెంట్ల స్థలం నందు సెల్‌ఫోన్ టవర్‌ను నిర్మిస్తున్నారని దీనికి పంచాయితీ పరంగా ఎటువంటి అనుమతులను తాము ఇవ్వలేదని విషయం సర్పంచ్ అయినా తన దృష్టికి కూడా రాలేదని ఆమె తెలిపారు. అయితే సెల్‌ఫోన్ టవర్‌ను నిర్మించడానికి అనుమతులు ఉన్నాయంటూ స్థానిక వైసీపీ నాయకులు హడావుడిగా పనులు మొదలు పెట్టడంతో గ్రామంలోని ప్రజలు పెద్ద ఎత్తున గుమ్మిగూడి పనులను అడ్డుకున్నారు. టవర్ నిర్మాణం కోసం జేసీబీతో పనులు నిర్వహిస్తుండగా చుట్టుప్రక్కల ఇళ్లకు పగుళ్లు రావడంతో వారు పనులను అడ్డుకున్నారు. సమస్య తీవ్రంగా కావడంతో బనగానపల్లె పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని సర్దిచెప్పారు. అంతేకాక నివాస యోగ్యమైన ప్రాంతాల్లో ఇండ్ల మధ్యన సెల్‌టవర్‌ను నిర్మించడం ద్వార రేడియేషన్ ఎక్కువై రోగాలు రావడం జరుగుతుందని ఈ విషయమై గ్రామ ప్రజలందరూ సర్పంచ్ దృష్టికి తీసుకువెళ్లగా అందుకు స్పందించిన దోనపాటి వరలక్ష్మి బనగానపల్లె తహశీల్దార్‌కు వినతీపత్రం అందజేసి వెంటనే సెల్‌ఫోన్ నిర్మాణ పనులను ఆపాలని ఆమె కోరారు.



పోలీసులకు పరిస్థితిని వివరిస్తున్న గ్రామస్థులు

### కర్నూలులో ఘనంగా

# కర్నూలు ట్రయంప్ స్పోర్ట్స్ బైక్ షోరూం ప్రారంభం

## అధునాతన బైక్‌లతో యువత ఆలోచనకు సాకారం..

**కర్నూల్ మేజర్ న్యూస్ ప్రతినిధి :** కర్నూలు నగరంలోని, కర్నూలు - హైదరాబాద్ జాతీయ రహదారి,సంతోష్ నగర్ లో కర్నూలు ట్రయంప్ స్పోర్ట్స్ బైక్ షోరూంను యజమాని గౌతమ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు,జ్యోతి ప్రజ్వలన చేసి గురువారం ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా యజమాని మాట్లాడుతూ యువత ఆలోచన సాకారం కోసం అదునాతన బైక్ లు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు.రాయలసీమలో మొదటిసారిగా షో రూమ్ ప్రారంభించినట్లు చెప్పారు.ఇదే సంస్థకు సంబందించి హైదరాబాదులో బంజార హిల్స్,హిమయత్ నగర్,కొంపల్లి మూడు ప్రాంతాలలో బ్రాంచ్ షోరూమ్ లు ఉన్నాయని పేర్కొన్నారు.ఈ షోరూంను తిరుమల గ్రూప్ అనుసంధానంతో నడపబడుతున్నట్లు చెప్పారు.కావున కర్నూలు ప్రజలు,యువత కర్నూలు ట్రయంప్ అందించే స్పోర్ట్స్ బైక్ లను సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వీస్ హెడ్ మోహన్, ఏ.ఎస్.ఎం. రాజు (బజాజ్), సర్వీస్ ఏ.ఎస్.ఎం.ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.









# ఆర్టీసీలో పంపయ్య సేవలు మరువలేనివి

## వైసిపి మంత్రాలయం యువనేత ధరణిరెడ్డి



**ఎమ్మిగనూరు మేజర్ న్యూస్ ప్రతినిధి :** ఆర్టీసీలో కిందిస్థాయి నుండి ఎన్నో ఉన్నత పదవుల్లో పయనిస్తూ నమస్తే తో పాటు సహచర ఉద్యోగులకు చేసిన పంపయ్య సేవలు మరువ రానివని మంత్రాలయం వైకాపా యువజన నాయకుడు వై ధరణిధరి రెడ్డి పేర్కొన్నారు.. పదవి విరమణ సందర్భంగా ఆర్టీసీలో అసిస్టెంట్ ట్రాఫిక్ సూపర్వైజర్ గా విధులు నిర్వహిస్తున్న పంపయ్యను ఆయన స్వగృహం నందు ఏర్పాటుచేసిన సన్మాన సభలో ఘనంగా సత్కరించారు.. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న ధరణిధర రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగం అన్నాక అక్కడ బాధ్యతగా పనిచేసి ప్రశంసలు పొందాలి.. పదవి విరమణ తర్వాత విశ్రాంతి జీవితాన్ని ఆయురారోగ్యాలతో పాటు కుటుంబ సభ్యులతో కలిసి స్వేచ్ఛ జీవితాన్ని గడపాలని పేర్కొన్నారు.. ప్రతి ఆర్టీసీ ఉద్యోగికి మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగ రెడ్డి కుటుంబం అండదండలు ఉంటాయన్నారు.. ఇక్కడ ఉద్యోగులకు ఏ కష్టం వచ్చినా తెర్చే బాధ్యత మాపై ఉందన్నారు. పంపైన ఆదర్శంగా తీసుకుని ప్రతి ఆర్టీసీ ఉద్యోగి ఉన్నత పదవులను చేపట్టి ఇలానే పదవి విరమణ పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పంపయ్య కుటుంబ సభ్యులు, సహచర ఉద్యోగులు పాల్గొన్నారు

# ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సిద్ధంగా ఉండాలి



సమావేశం లో మాట్లాడుతున్న కమీషనర్, రిటర్నింగ్ అధికారి భార్గవ తేజ

**కర్నూల్ నగరం, మేజర్‌న్యూస్ :** 2024 సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్‌లో భాగంగా ఈ నెల 4న జరగబోయే ఓట్ల లెక్కింపు ప్రక్రియకు కేటాయించిన అధికారు లందరూ సమయాత్తంగా ఉండాలని137 కర్నూల్ అసెంబ్లీ నియోజకవర్గరిటర్నింగ్ అధికారి, నగర కమీషనర్ భా ర్గ వ తే జ పిలుపు నిచ్చా రు. గురు వారం నగర పాలక సంస్థ కౌన్సిల్ హాల్ నిర్వహించిన సమావేశం లో పాల్గొని మాట్లాడారు.కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరిస్తూ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అత్యంత పారదర్శకంగా కౌంటింగ్ నిర్వహించాలన్నారు. అలాగే 2024 సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ లో భాగంగా, జూన్ 4వ తారీఖున జరగబోయే ఓట్ల లెక్కింపు ప్రక్రియకు కేటాయించిన అధికారులందరూ సమయాత్తంగా ఉండి , కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరిస్తూ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అత్యంత పారదర్శకంగా కౌంటింగ్ నిర్వహించాలన్నారు. 137 కర్నూలు నియోజకవర్గానికి సంబంధించి కౌంటింగ్ హాల్ నందు విధులు కేటాయించబడ్డ సిబ్బందితో రిటర్నింగ్ అధికారి గారు కౌంటింగ్ సన్నద్ధ సమావేశం నిర్వహించి కేంద్ర ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం వారి విధి విధానాలపై సిబ్బందికి మార్గనిర్దేశం చేశారుఈనెల 4వ తేదీన రాయలసీమ విశ్వవిద్యాలయం లోని లైఫ్ సైన్సెస్ బ్లాక్ భవనంలోని మూడవ అంతస్థు నందు ఏర్పాటు చేసిన కౌంటింగ్ హాల్స్ నందు , 137 కర్నూలు అసెంబ్లీ, కర్నూలు పార్లమెంట్ కి సంబంధించిన కర్నూలు అసెంబ్లీ సెగ్మెంట్ మరియు పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపుకు వేరు వేరుగా కేటాయించిన గదులలో ఈ ప్రక్రియ సాగుతుందని వివరించారు. కౌంటింగ్ హాల్ నందు విధులకు నియమించబడిన సిబ్బంది, రవాణా కోసం కౌంటింగ్ రోజున ఉదయాన్నే, కలెక్టరేట్ దగ్గర నుండి ఏర్పాటు చేయబడ్డ బస్సులలో బయల్దేరి కౌంటింగ్ కేంద్రాన్ని చేరుకోవాలని ఆదేశించారు. కౌంటింగ్ కేంద్రంలోకి వెళ్లే సమయంలో కౌంటింగ్ ప్రక్రియ నిమిత్తం రిటర్నింగ్ అధికారి జారీ చేసిన గుర్తింపు కార్డు ప్రతి ఒక్కరి దగ్గర తప్పనిసరిగా ఉండాలని, పార్కింగ్ వద్దే ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మొబైల్ డిపాజిట్ సెంటర్ లో చరవాణులు మరియు ఏ ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలైనా అక్కడే జమ చేసి కేంద్రంలోనికి వెళ్లాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అప్రమత్తతతో రౌండ్ల వారీగా, వేగంగా మరియు ఖచ్చితత్వంతో ఓట్ల లెక్కింపు గణాంకాలను అందజేయాలని, కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యే వరకు బాధ్యతతో విధులు నిర్వర్తించాలని సూచించారు. ఎన్నికల పరిశీలకుల పర్యవేక్షణలో జరిగే ఈ ఓట్ల లెక్కింపు ప్రక్రియ పకడ్బందీగా పూర్తి చేయాలని సిబ్బందిని, రిటర్నింగ్ అధికారి గారు ఆదేశించారు. ఈ సమావేశంలో 137 కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి మరియు కర్నూలు అర్బన్ తహసీల్దార్ శ్రీ మోహన్ కుమార్, మెప్మా పీడీ శ్రీమతి నాగ శివలీల,నగర పాలక ఇంజనీరింగ్ అధికారులు, రెవిన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### ఈనెలైనా బ్యాంకులకు సంబంధం లేకుండా

# పింఛను అందుతుందా..?

## అవ్వ తాతల కష్టాలు తీరేనా..?



బ్యాంకుల వద్ద పెన్షన్ పైకం కోసం పడిగాపులు కాస్తున్న పెన్షన్ దారులు (ఫైల్ ఫోటో)

**చాగలమర్రి, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్లో ఎన్నికల కోడ్ ప్రకటించిన తరుణంలో వాలంటీర్లు విధులకు దూరంగా వుండాలని ఎన్నికల కమిషన్ సూచించింది. ఆ కారణంగా ఏప్రియల్ నెల ఇవ్వవలసిన వృద్ధాప్య ,వితంతు,దివ్యాంగుల ఫించన్ నేరుగా ఇంటివద్ద కాకుండా సచివాలయంలో పంపిణీ చేశారు. మే నెలలో కారణం ఏమైనప్పటికీ ఫించన్ దారుల బ్యాంకు ఖాతాలలో జమ చేశారు. చాలామంది లబ్ధిదారులకు మనుగడలో లేని బ్యాంకు ఖాతాలలో జమ చేయడం వలన ఫించన్ సొమ్ము గత నెల చాలా మంది అవ్వ,తాతలకు అందక పోగా ఆ నెల అవ్వ తాతలకు అన్నము లేక అలమటించారు.మరి ఈ నెలలో ఏ విధంగా ఫించన్ సొమ్ము అందిస్తారో నని అవ్వ తాతలు ఆందోళన చెందుతున్నారు. ఈ నెల అయినా పెన్షన్ మా చేతికి వచ్చి కష్టాలు తీరుతాయని విచారం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు చొరవ తీసుకుని తమ ఫించన్ సొమ్మును ఇంటివద్దకు అందించాలని, కనీసం సచివాలయం పరిధిలో నేరుగా అందించాలని కోరుకుంటున్నారు. గత నెల మాదిరిగా మనుగడలో లేని బ్యాంకు ఖాతాలలో జమ చేసిన యెడల ఈ నెల ఫించన్ సొమ్ముకు నోచుకోమని తమ ఆవేదనను అర్థం చేసుకుని ఫించన్ సొమ్ము అందించాలని కోరుకుంటున్నారు. వృద్ధులకు అవ్వ తాతల కొడుకులు బ్యాంకులలో రుణాలు చెల్లించని కారణంగా ఈ పైకాన్ని వారు జమ చేసుకోవడంతో గత నెల అంతా రోగాలకు మందులు లేక, కొందరికి అన్నం లేక ఎందరో అలమటించారు. ఈ నెల అయినా బ్యాంకులకు సంబంధం లేకుండా సజావుగా పెన్షన్ పంపిణీ జరిగించాలని వృద్ధులు పెన్షన్ దారులు కోరుతున్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి పెన్షన్ పంపిణీ సచివాలయ డిజిటల్ అసిస్టెంట్లు, కార్యదర్శులచే పంపిణీ చేయించాలని పలువురు అవ్వతాతలు కోరుతున్నారు.

# ఖచ్చితంగా రాఘవేంద్రరెడ్డిని ఎమ్మెల్యేగా చూస్తారు



శ్రీ మహాయోగి లక్ష్మమ్మవ్వను దర్శించుకున్న రాఘవేంద్రరెడ్డి, రమాకాంత్ రెడ్డిలు

- రాష్ట్ర ప్రజలు మార్పు కోరుకుంటున్నారు
- రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి
- శ్రీ మహాయోగి లక్ష్మమ్మవ్వను దర్శించుకున్న మంత్రాలయం టిడిపి అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** 'వైసిపి ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పెరిగిపోయింది. దీనికితోడు ఈసారి ఎన్నికల్లో ఎన్నడూ లేని విధంగా 80 శాతానికి పైగా ఓటింగ్ కూడా జరిగింది. పక్కాగా రాష్ట్ర ప్రజలు మార్పు కోరుకుంటున్నారని అర్థమయ్యింది. రాష్ట్రంలో అధికార మార్పిడి తప్పదు. త్వరలో ఖచ్చితంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడుని, అదేవిధంగా మంత్రాలయం ఎమ్మెల్యేగా రాఘవేంద్రరెడ్డిని చూడబోతున్నారు" అని రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి అన్నారు. గురువారం ఆదోనిలో శ్రీ శ్రీ మహాయోగి లక్ష్మమ్మవ్వ జాతర సందర్భంగా.. మంత్రాలయం ఎమ్మెల్యే టిడిపి అభ్యర్థి రాఘవేంద్రరెడ్డితో కలిసి ఆయన అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం జూన్ 4వ తేదీన కౌంటింగ్ దే సందర్భంగా రమాకాంత్ రెడ్డి పలు విషయాలపై మీడియాతో మాట్లాడారు. వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన బీసీ నాయకుడైన రాఘవేంద్రరెడ్డి రాజకీయ ఎదుగుదలను చూసి కొందరు ఓర్వలేకపోతున్నారని మండిపడ్డారు. ఈ ఎన్నికల్లో బీసీలు, వాల్మీకులు అంతా ఏకమై తెలుగుదేశం పార్టీ పక్షాన నిలిచారని పేర్కొన్నారు. డెఫినెట్ గా ఆ అమ్మవారి ఆశీస్సులతోపాటు మంత్రాలయం నియోజకవర్గం ప్రజలందరి ఆశీస్సులు టిడిపి పార్టీపై అదేవిధంగా రాఘవేంద్రరెడ్డిపై మెండుగా ఉన్నాయని స్పష్టం చేశారు. నేను ఒక రెడ్డిగా చెబుతున్నా.. ఈసారి బీసీలు, వాల్మీకులు అంతా గంపగుత్తగా రాఘవేంద్ర రెడ్డికి ఓట్లు వేశారు. ఎప్పుడెప్పుడు చంద్రబాబు ముఖ్యమంత్రి అవుతాడా?, ఎప్పుడెప్పుడు రాఘవేంద్రరెడ్డి ఎమ్మెల్యే అవుతాడా? అని నియోజకవర్గ ప్రజలు వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారని వ్యాఖ్యానించారు. జూన్ 9వ తేదీన విశాఖలో జగన్మోహన్ రెడ్డి రెండవసారి ముఖ్యమంత్రిగా వైసీపీ ప్రమాణస్వీకార ఏర్పాట్లపై రమాకాంత్ రెడ్డి వ్యంగ్రస్త్రాలు సంధించారు. రాష్ట్రంలో ఒకపక్క ఉద్యోగులు, మరోపక్క నిరుద్యోగులు, రైతులు, యువత, మహిళలు ప్రతి ఒక్కరూ వైసీపీ ప్రభుత్వ పాలన పట్ల తీవ్ర వ్యతిరేకతతో ఉంటుంటే.. మరి ఏవిధంగా వైసిపి పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని చెబుతారో వాళ్లకే తెలియాలి. అవి కేవలం వైసిపి నాయకుల పగటి కలలు మాత్రమేనని ఎద్దేవ చేశారు. ఓటమిని ముందుగానే గ్రహించినందువల్లనే రాష్ట్రంలో వైసీపీ వాళ్లు సహనం కోల్పోయి దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. మాచర్ల, తాడిపత్రిలలో హింసాయుత సంఘటనలు చోటు చేసుకున్నాయన్న సంగతిని ఆయన గుర్తు చేశారు. త్వరలో రాష్ట్ర ప్రజలకు మంచి రోజులు రానున్నాయని భారత ప్రధానిగా నరేంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యేగా రాఘవేంద్రరెడ్డి గెలుపొందటం ఖాయం అని నరవ రమాకాంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. వీరి వెంట మంత్రాలయం నియోజకవర్గం టిడిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

### నూతన రీడింగ్ హాల్‌ను

# ప్రారంభించిన జిల్లా కలెక్టర్ సృజన

**కర్నూల్‌క్రైమ్, మేజర్‌న్యూస్:** UG మెన్స్ మెడికల్ హాస్టల్ ఆవరణంలో నూతనముగా నిర్మించిన రీడింగ్ హాల్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన ప్రారంభించారు. గురువారం కర్నూలు మెడికల్ కాలేజి లో UG మెన్స్ మెడికల్ హాస్టల్ నూతన రీడింగ్ హాల్ ను ప్రారంభించిన అనంతరం వెబ్సైట్ www.gghknl.inను లాంచ్ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన మాట్లాడుతూ నగరంలోని UG మెన్స్ మెడికల్ హాస్టల్ దాదాపు 500 మంది విద్యార్థులు ఉన్నారని. ఈ విద్యార్థుల కొరకు 35 లక్షల రూపాయల వ్యయముతో 120 మంది విద్యార్థులు ఒకేసారి హాల్లో కూర్చుని చదువుకునే వసతి కలిగిన ఏసి రీడింగ్ హాల్ ను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. విద్యార్థులు ఈ హాలును సద్వినియోగం చేసుకోవాలన్నారు. హాస్టల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సోలార్ పవర్ ఏర్పాటు, వెహికల్ షెడ్, తదితల సౌకర్యాలు కల్పించాలని విద్యార్థులు కలెక్టర్ గారికి అర్జీ సమర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన కర్నూలు సర్వజన వైద్యశాల వెబ్సైట్ www.gghknl.inను గతంలో ఉన్న ఈ వెబ్సైట్ ను AMMSON కంపెనీ బృందం వారిచే అత్యాధునిక టెక్నాలజీచే అప్డేట్ చేసి ఈరోజు లాంచింగ్ చేయడం జరిగిందన్నారు. ప్రజలకు అత్యవసరమైన సమాచారం కొరకు అవసరమైన పూర్తి సమాచారాన్ని ప్రజలకు అందించాలనదే దీని యొక్క ముఖ్య ఉద్దేశం ఉన్నారు. ఈ వెబ్సైట్ ద్వారా సర్వజన వైద్యశాలలో ఎన్ని డిపార్ట్మెంట్స్ ఉన్నాయి, ఏఏ డిపార్ట్మెంట్లో ప్రజలు ఎలాంటి వైద్య సేవలు పొందవచ్చును, వైద్యశాల ఆవరణంలోని అన్ని వివరాలను పూర్తి క్షుణ్ణంగా తెలుసుకోవచ్చునని కలెక్టర్ తెలియజేశారు. కార్యక్రమంలో జిజిహెచ్ సూపరిండెంట్ డాక్టర్ వి వెంకట రంగారెడ్డి, డాక్టర్ ప్రభాకర్ రెడ్డి, డాక్టర్ పద్మ విజయ శ్రీ, డాక్టర్ రాజారమణి, డాక్టర్ హేమ నలిని, డాక్టర్ సోమశేఖర్, డాక్టర్ మంజుల బాయ్, డాక్టర్ సీతారామయ్య, తదితరులు పాల్గొన్నారు.





సూర్య



# అవ్వ సన్నిధిలో ప్రముఖులు

## - జాతర సందర్భంగా మజ్జిగ పంపిణీ



భక్తులకు మజ్జిగ పంపిణీ చేస్తున్న గుడిసె కృష్ణమ్మ

ఆదోని రూరల్, మేజర్ న్యూస్ : శ్రీ మహాయోగి లక్ష్మమ్మవ్వ 92వ వెండి రథోత్సవం పురస్కరించుకొని టీడీపీ ఎమ్మెల్యే ఎన్డీఏ ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ పార్థసారధి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, టీడీపీ మాజీ ఇంచార్జీ గుడిసె కృష్ణమ్మ, రాష్ట్ర బీసీసెల్ జిల్లా ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు లక్షమ్మవ్వను దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. గురువారం వారు మాట్లాడుతూ, అవ్వ ఆశీస్సులు ఎల్లప్పుడు ఉంటాయని, ఈ సంవత్సరం వర్షాలు వచ్చి రైతులు సుఖసంతోషాలతో ఉండాలన్నారు. అనంతరం జాతర సందర్భంగా భక్తులకు వారు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భరత్ కుమార్, రాఘవరెడ్డి, ఇందిరానగర్ వీరేష్, చిరంజీవి, మండిగిరి బాబురావు, నాగేంద్ర, భాస్కర్, తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# రైతులు అధైర్యపడకండి



**దేవనకొండ మేజర్ న్యూస్ :** మండలంలోని రైతులు పంటలు రాలేదని అధైర్యపడకూడదని ఆత్మహత్యలకు పాల్పడకుండా ధైర్యంగా ఉండాలని మండల వ్యవసాయాధికారి సురేష్‌బాబు అన్నారు. మండల ఫరిదిలోని జిల్లెడుబుడకల గామంలో ఆత్మహత్య చేసుకున్న రైతు హరిశ్చంద్ర కుటుంబాన్ని ఆయన గురువారం పరామర్శించి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరిశ్చంద్ర అనే రైతు గత ఏడాది వేరుశెనగ,ఆముదం,పత్తి పంటలు సాగు చేసుకున్నాడు. .అందుకు దాదాపు 8 లక్షల దాకా అప్పు చేసుకున్నట్లు తెలిసింది.అయితే సకాలంలో వర్షం రాకపోవడంతో కుంగి పోయిన ఆయన క్షనికావేశంలో ఆత్మహత్యకు పాల్పడటం భాధాకరమన్నారు.అయితే రైతు హరిశ్చంద్ర నివేదికలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారి కుటుంబానికి న్యాయం జరిగేలా తమ వంతు సహకారం చేస్తానని తెలిపారు.

# చంద్రశేఖర్ రెడ్డి మృతికి నివాళులు అర్పించిన బీసీ ఇందిరమ్మ



**బనగానపల్లె, మేజర్‌న్యూస్ః** బనగానపల్లె నియోజకవర్గ పరిధిలోని కోవెలకుంట్ల పట్టణంలో బసిరెడ్డి బావి కాలనీలో అనారోగ్యంతో చంద్రశేఖర్ రెడ్డి మృతి చెందగా విషయం తెలుసుకున్న బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరమ్మ వారి ఇంటికి వెళ్లి వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసి వారి కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని హామి ఇచ్చారు.

# దేశ రక్షణకు, ప్రతిష్టకు సి.ఏ.ఏ అత్యున్నత మార్గం

**పౌరసత్వ సవరణ చట్టాన్ని అమలును ఎవరు ఆపలేరు**

**దేశ సమగ్రతకు, భవిష్యత్తుకు పునాది నాంది సి.ఎ.ఏనే**

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగరూరు రాఘవేంద్ర**



**కర్నూల్ రూరల్ మేజర్ న్యూస్ :** దేశ రక్షణకు, ప్రతిష్టకు సి ఏ ఏ అత్యున్నత మార్గమని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగరూరు రాఘవేంద్ర పేర్కొన్నారు. గురువారం కర్నూలు నగరంలోని 46వ వార్డు నరసింహారెడ్డి నగర్ బిజెపి కార్యాలయంలో ఆయన విలేకరు ల సమావేశం నిర్వహించి మాట్లాడారు. 2019 వ సంవత్సరంలోనే భారత రాష్ట్రపతి, పార్లమెంటు సిఏఏ అమలుకు ఆమోదం తెలిపిన అమలుకు నోచుకో కపోవడం కాంగ్రెస్, మిత్రపక్షాలు చేస్తున్న కుట్రేనని తెలిపారు. పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్, బాంగ్లాదేశ్ దేశాలలో మతపరమైన హింసకు గురై 2014 డిసెంబర్ 31 ముందు ఆయా దేశాల నుంచి హిందువులు, సిక్కులు పార్సీలు క్రైస్తవులు బౌద్ధవులకు భారత పౌరసత్వ సవరణ చట్టం అమలు కొరకు భారత ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న కృషిని కాంగ్రెస్ మిత్రపక్షాలు అడ్డుపడుతూ వివాదాలకు ఘర్షణలకు పాల్పడు తున్నారని ఆరోపించారు. సి ఎ ఏ అమలు ఏ వ్యక్తి కో, ఏ మతానికో ప్రాంతానికో కాదని, దేశ సమగ్రతకు భవిష్యత్తుకు పునాది అని భారత పౌరసత్వ సవరణ చట్టం అమలు చేసి తీరుతామన్నారు. సమావేశంలో ఓబిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురళి నాయుడు, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# స్ఫూర్తి సేవా సమితి సేవలు అభినందనీయం

## డోన్ డిఎస్‌పి శ్రీనివాసరెడ్డి



సభ్యులను అభినందిస్తున్న డిఎస్‌పి, సిఐ, దాతలు

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్ః** స్పూర్తి సేవా సమితీ సభ్యులు చేస్తున్న సేవలు అభినందనీయమని, నేటితరం యువతకు సమితీ సభ్యులు చేస్తున్న సేవలు ఆదర్శమని డోన్ డిఎస్‌పి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఆవులదొడ్డి గ్రామానికి చెందిన ఎర్ర శ్రీనివాసులు అనే వృద్దుడికి కుటుంబ సభ్యులు ఎవ్వరు లేరు. కొంతకాలంగా డోన్ ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద యాచించుకుంటూ సరైన ఆహారం, నిద్రలేక నడవలేని దుర్భర స్థితిలో ఉండగా స్పూర్తి సభ్యులు అతడికి సపరియలు చేసి, వృద్దుడి సంరక్షణ నిమిత్తం కడప జిల్లా, యర్రగుంట్ల నందు గల పెద్ద శేషమ్మ వృద్ధాశ్రమంలో చేర్పించి, ఆశ్రమానికి కొంత ఆర్థికసాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా డోన్ డిఎస్‌పి శ్రీనివాసరెడ్డి స్పూర్తి సభ్యుల సేవలను అభినందించి, వృద్దుడిని ఆశ్రమంలో చేర్చేందుకు అవసరమైన ఆర్థికసాయాన్ని పట్టణ సిఐ ప్రవీణ్‌కుమార్, ఆవులదొడ్డి సర్పంచ్ ఉల్చాల మద్దయ్యలు సేవా సభ్యులకు అందించి వారి సేవా గుణాన్ని చాటుకున్నారు. వృద్దుడి పరిస్థితి గురించి తెలిసిన వెంటనే ఆశ్రమంలో చోటు కల్పించిన శేషమ్మ ఆశ్రమ నిర్వహకుడు నాగేంద్రకు స్పూర్తి సేవా సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు స్పూర్తి మధు, సభ్యులు చంద్ర, అంజియాదవ్, నారాయణస్వామి, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సబ్సిడీ వేరుశెనగ విత్తనాలు పంపిణీ

**పత్తికొండ టౌన్, మేజర్ న్యూస్ :** పత్తికొండ రైతు భరోసా కేంద్రం-3లో గురువారం రైతులకు సబ్సిడి వేరుశెనగ విత్తనాలను ఏడిఏ మోహన్ విజయ్ కుమార్, ఏఓ వెంకటరాముడు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మండలానికి 2,850 క్వింటాళ్ల విత్తనాలను రైతులకు సరఫరా చేయాలని, జిల్లా అధికారులు 1300క్వింటాళ్లు కేటాయించడం జరిగిందన్నారు. మిగతా 1500 క్వింటాళ్ల విత్తనాలు జూన్ మొదటి వారంలో పంపిణీ చేస్తామన్నారు. సబ్సిడీ వేరుశెనగ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎఈఓ రీయాజ్‌బాష, ఆర్బీకె సిబ్బంది, విఏఏ మల్లేష్, విఏఏ శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## రమణీయం.... కమణీయం

# లక్ష్మమ్మవ్వ రథోత్సవం



అవ్వకు పూజలు చేస్తున్న డిఎస్పీ



(మొదటిపేజీ తరువాయి)

ఎదురు చూస్తుండగా, శుభముహూర్తం మధ్యాహ్నం 3గంటలకు మహా వెండి రథ చక్రాలు కదిలాయి. అవ్వ నామస్మరణంతో జయహో లక్ష్మమాంబికా దేవి, జయహో లక్ష్మమ్మవ్వ అంటూ భక్తీతత్వంతో ప్రతిధ్వనించాయి. అధ్యాత్మికత శోభిలింది. ఆదోని పట్టణంలో గురువారం మహాయోగి లక్ష్మమ్మవ్వ జాతర మహోత్సవం వెండి రథోత్సవం కన్నుల పండువుగా సాగింది. బ్రాహ్మణవీధి నుండి ప్రారంభమైన అవ్వ రథోత్సవం హవన్నపేట, గుల్షన్‌దర్గా, పూలబజార్, షరీఫ్ బజార్ మీదుగా సాగి యధాస్థానంలో చేరుకోవడంతో ఉత్సవం ముగిసింది. అడుగడుగునా భక్తులు అవ్వ రథోత్సవానికి టెంకాయలు సమర్పించి తమ మొక్కుబడులు చెల్లించుకున్నారు.

**అవ్వకు ప్రత్యేక పూజ :** అవ్వ ఆరాధన, జాతరను పురస్కరించుకొని అక్ష్మమ్మవ్వ బృందావనానికి పరిమళాలు వేద జల్లే ప్రత్యేక పూలతో అలంకరించారు. ఉదయం 5గంటలకు అవ్వను దర్శించుకొని మోక్షప్రాప్తి పొందేందుకు జిల్లా నలుమూలల నుంచేకాక కర్ణాటక గ్రామాల నుంచి పెద్ద ఎత్తున తరలి వచ్చారు. పెద్ద ఎత్తున భక్తులు బయల్దేరారు. ఉత్సవాల సందర్భంగా అవ్వకు అభిషేకం,. మహామంగళహారతి వంటి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ధర్మకర్త, మాజీ ఎమ్మెల్యే రాచోటి రామయ్య ఆధ్వర్యంలో ఉత్సవాలు సాగాయి. భక్తాదులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ముందుగా లక్ష్మమ్మవ్వ పుట్టినిల్లు అయిన మూసానుపల్లె గ్రామం నుండి పల్లకీ ద్వారా భక్తాదులు భజనలతో ఆలయానికి చేరుకొని పూజలు నిర్వహించారు.



**అవ్వ రథోత్సవం నూతన జంటలే అధికం :** కొత్తగా పెళ్లైన వారి జంటలు అమ్మవారి కలశం తిలకించేందుకు తరలి వచ్చారు. సాంప్రదాయ బ ద్దంగా పెళ్లైన నూతన జంటలు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి కళశం చూసిన తరువాత ఏ శుభ కార్యానికైనా వెళ్లవచ్చునేది నానుడి, కళశం చూడ కుండా ఏ కార్యానికి పాల్గొనడానికి వీలుండదని పెద్దలు చేబుతున్నారు. అందుకే పెద్ద సంఖ్యలో నూతన వధూవరులు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు.

**రథోత్సవం సందర్భంగా ఎక్కడ చూసిన ప్రసాదాల పంపిణీ :** ఆదోని పట్టణంలో వివిద కాలనీలలో లక్ష్మమ్మవ్వ జాతర సందర్భంగా విచ్చేసిన భక్తాదులకు తీర్థ ప్రసాదాలతోపాటు, నీటి ప్యాకెట్లు, రసానాలను స్థానికులు అందజేశారు. అవ్వ రథోత్సవంలో ప్రముఖులు ముస్లీం మైనార్టీ అధ్యక్షులు హాజీసాబ్, కౌన్సిలర్లు, రాచోటి సుబ్బయ్య, రాచోటి సుధాకర్ తనయులు, అవ్వ బ్యాంకు డైరెక్టర్ కోళ్ల ఆంజనేయులు, జూనియర్ ప్రకాష్, టీడీపీ నాయకులు బోయ నీలకంఠప్ప తదితరులు పాల్గొన్నారు.

**అవ్వ రథోత్సవంలో భారీ బందోబస్తు :** లక్ష్మమ్మవ్వ జాతర మహోత్సవాన్ని పురస్కరించుకొని ఏలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆదోని డిఎస్పీ శివనారాయణసప్వామి ఆద్వర్యంలో ప్రత్యేక పోలీస్ బందోబస్తు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకొని వెళ్లారు.

# కలలు మనసు కల్లోలం - 1

## నిద్రలో పీడకలలు? మానసిక అనారోగ్యానికి సంకేతం



కలల ప్రపంచం చాలా అద్భుతమైనది. కలలు జీవితానికి చాలా అవసరం. ఎందుకంటే మనకు తీరని కోరికలు ఏవైతే ఉంటాయో అవి కలల ద్వారా తీరుతుంటాయి.మనకు భవిష్యత్తులో జరగబోయే దానికి సంబంధించి కూడా కలలు వస్తాయి. కలలు ఎవరికైతే వస్తాయో వాళ్ళు ఆరోగ్యంగా ఉన్నట్టు. మనము నిద్రలో ఉండే సమయంలో బ్రెయిన్ మనకు కలలను ప్రాసెస్ చేస్తుంది. మన బ్రెయిన్ అత్యంత శక్తివంతమైనది. భవిష్యత్తులో ఎలా జీవించాలో, ఎలాంటి పరిస్థితులు ఉంటాయో, ఎలా జాగ్రత్త పడాలో కొన్నిసార్లు బ్రెయిన్ కలల ద్వారా మనకు తెలియజేస్తుంది. ఇది నాణేనానికి ఒక వైపు మాత్రమే.

**నిద్ర – కలలు**

వ్యక్తులలో నిద్ర 5 దశలుగా ఉంటుంది. మొదటి దశలో కళ్ళు మూస్తాము. రెండో దశలో మన కళ్ళ కదలిక ఆగిపోతుంది. మూడవ దశలో మెల్లగా గాఢ నిద్రలోకి జారుకుంటాం. నాలుగో దశలో గాఢనిద్రలో ఉంటాం. ఐదో దశను రాపిడ్ ఐ మూవ్‌మెంట్ స్టేజ్ అంటారు. ఈ దశలోనే మనకు కలలు వస్తాయి.

**కలలు రకాలు:** సాధారణ కలలు: ఇవి ప్రతి రోజూ వస్తుంటాయి

యవ్వన కలలు:యవ్వనంలో ఎక్కువగా వస్తాయి. నిద్రపోయే ముందు ఎలాంటి కలలు రావాలనుకుంటే అలాంటి కలు రావడం జరుగుతుంది. ఈ కలలు చాలా వాస్తవ పరిస్తితులకు దగ్గరగా ఉంటాయి.

**సందర్శన కలలు:** చనిపోయిన మన ఆత్మీయులు కలలో కనిపించడాన్ని సందర్శన కలలు అంటారు. సాధారణంగా వారు మనకు శుభవార్తలు చెప్పడానికి లేదా రాబోయే ప్రమాదాల గురించి హెచ్చరించడానికి అప్పుడప్పుడూ కలలోకి వస్తుంటారని ఆధ్యాత్మిక వేత్తలు భావిస్తారు.

**పగటి కలలు:** వ్యక్తులు కల్పితంగా ఊహించడంతో పగటి కలలు కంటారు. పగటి కలలు జీవితానికి చాలా సంతోషాన్ని ఇస్తాయి. ఫాంటసీ లో ఉండటం మూలంగా వారికి తీరని కోరికలు తీరుతాయి. మానసిక ఒత్తిడిని తగ్గించుకోవచ్చు మంచి అనుభూతి పొందటానికి ఉపయోగపడుతుంది. ప్రతి ఒక్కరూ అవసరం బట్టి ఈ ఫాంటసీలో జీవిస్తారు. ఇటువంటి ఫాంటసీ వలన మనిషి యొక్క ఆలోచన శక్తి కూడా పెరుగుతుంది. పగటి కలలతో లాభం ఎంతో నష్టం అంతే ఉంటుంది.

**భ్రాంతి:** భ్రాంతి అంటే ఉన్నది లేనట్టుగా లేనిది ఉన్నట్టుగా ఊహించడం. యువకులు అమ్మాయిల పట్ల ఊహించుకోవడం. దీనిని మతి భ్రమణం అని కూడా అంటారు. ప్రతి ఒక్కరూ భ్రాంతి తో వారి మనసులో సంతోషంగా విహరిస్తూ ఉంటారు. ఇది ఒక ఊహాత్మక అనుభవం. మన యొక్క భ్రాంతి కూడా కొన్నిసార్లు కలల రూపంలో వస్తాయి.

భ్రమ: కళ్ళు పంపే సమాచారాన్ని మన మెదడు తప్పుగా అర్థం చేసుకోవడమే భ్రమ అంటారు. ఈ భ్రమలు కూడా కలల రూపంలో వస్తాయి. ఈ భ్రమలే మాయగా అనిపిస్తాయి. మనలో చాలామంది భ్రమలతో జీవించేస్తుంటారు.

**పీడ కలలు (నైట్ మేరేస్):** కొన్ని సార్లు భయంకరమైన కలలు రావడం జరుగుతుంది. ఎవరిలో ఐతే ఆందోళన, అలజడి, ఆత్రుత, కొత్త పరిణామాలు సంభవించడం, నెగిటివ్ గా ఆలోచించడం జరుగుతుందో వారికి ఇలాంటి కలలు వస్తుంటాయి. ఇలాంటి కలలను తప్పించుకోవాలంటే ఒత్తిడి రహిత పరిస్తితులను సృష్టించుకోవాలి. పాజిటివ్ ఆలోచనలును అభివృద్ధి చేసుకోవాలి. కుటుంబంతో, ఫ్రెండ్స్ తో ఎక్కువ సమయం గడపడం వలన పీడకలలకు దూరంగా ఉండవచ్చు. భయంకరమైన పీడ కలలు వచ్చినప్పుడు నిద్రలో ఏడవడం సాధారణం. కానీ పదే పదే అదే జరిగితే మానసిక అనారోగ్యానికి సంకేతం. కన్నీళ్లతో మేల్కొనడం శక్తిని హరించడమే కాకుండా, సాధారణ జీవితాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది.

**నిద్రలో ఏడవడానికి ప్రధాన కారణాలు పీడ కలలు:** కన్నీళ్లతో లేచేందుకు ఒక కారణం పీడకలలు. ఇవి బాధాకరమైన, ఆత్రుత లేదా భయపెట్టే అంశాలను కలిగి ఉంటాయి. మానసిక ఒత్తిడిని పెంచుతాయి. మెంటల్ హెల్త్ ఇష్యూస్ కు దారితీస్తాయి.

**మానసిక గాయం:** ప్రస్తుతం లేదా గతంలో మానసిక గాయానికి గురైన వ్యక్తులు అణచివేయబడిన భావోద్వేగాలకు చిహ్నంగా ఏడుస్తూ మేల్కొంటారు. ఈ పరిస్థితి నుంచి బయట పడాలంటే సైకాలజిస్టుల సహాయం తప్పనిసర్

**సన్నిహిత వ్యక్తి మరణం:** ప్రియమైన వ్యక్తిని కోల్పోవడం వలన కలిగే ఆలో చనలు నిద్రలో కన్నీళ్లు పెట్టుకునేందుకు మరో కారణం. ఇది మానసిక ఆరోగ్యంపై భారీ ప్రభావాన్ని చూపుతుంది.

**డిప్రెషన్:** దీర్ఘకాలిక ఆందోళన విచారంతో కూడిన కలలకు దారితీస్తుంది. విద్రపోతున్నప్పుడు మానసిక క్షోభను సృష్టిస్తుంది. దీనిని నిరంతర మానసిక ఆరోగ్య సమస్యలకు సంకేతంగా పరిగణించాలి.

**భావోద్వేగాల బ్యాలన్స్ :** కొందరు పగటి పూట తమ ఎమోషన్స్ ను అణచివేస్తారు. ఈ ఎఫెక్ట్ రాత్రి సమయంలో పడొచ్చు. ఇలా నిదలో కార్చే కన్నీటితో లేవడం.. మన సులోని భావాలను బయట పెట్టాల్సిన అవ సరాన్ని సూచిస్తుంది. అధిక స్థాయి ఒత్తిడి అంతరాయం కలిగించే నిద్ర విధానాలకు కారణమవుతాయి. స్ట్రెస్ వల్ల కలిగే మానసిక ప్రభావం కారణంగా ఏడుస్తూ మేల్కొంటారు.

**మందులు:** కొన్ని మందులు నిద్ర సంబంధిత భావోద్వేగ సమ స్యలను కలిగిస్తాయి. అందుకే మెడిసిన్ ఉప యోగించే ముందు దాని వల్ల కలిగే సైడ్ ఎఫెక్ట్స్ గురించి తెలుసుకోవాలి.

**బై పోలార్ డిజార్డర్ :** విచారం అనేది బైపోలార్ డిజార్డర్ లక్షణం. విపరీతమైన మూడ్ ప్రక్చువేషన్స్ నిద్రలో ఏడుపుకు దారితీస్తాయి.

స్లీప్ అప్నియా: స్లీప్ అప్నియా, ఇన్సోమ్నియా, రెస్ట్స్ లెగ్స్ సింద్రోమ్ నిద్ర రుగ్మతలకు కొన్ని ఉదాహ రణలు. ఇవి స్లీప్ సైకిల్ కు భంగం కలిగించవచ్చు. మేల్కొన్నప్పుడు మానసిక వేదనను కలిగిస్తాయి.

**ఆరోగ్యకరమైన నిద్రకు చిట్కాలు:** రాత్రి పూట తీసుకునే ఆహారం నిద్రా సమయం కంటే రెండుగంటల ముందుగా తీసుకోవాలి. మనం పడుకొనే సమయం వరకు ఆహారం సగం జీర్ణం కావాలి. నిద్ర పోవాలనే సమయానికంటే అరగంట ముందుగానే ఎలక్ట్రానిక్/స మాచార ఉపకరణాలకు (టీవీ, కంప్యూటర్, టాబ్, మొబైల్) ముఖ్యముగా సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలి. ఈ సమయంలో కుటుంబ సభ్యులు, ఆత్మీయ సన్నిహితులతో గడపాలి. నిద్రకు ముందు కొంత సమయంపాటు కళ్ళు మూసుకొని ముగ్ధ మనోహరమైన దృశ్యాన్ని ఊహించుకోవాలి. నిద్రకు ఉపక్రమించే ముందు మొబైల్ ఫోన్లు స్విచాఫ్ చేయాలి. ప్రతీ రోజూ ఒకేవేళకి నిద్రపొవడం అలవాటు చేసుకోవాలి. నిద్రలేమి సమస్యకు నిద్రమాత్రలు పరిష్కారం కాదని, ఆలోచనా విధానంలో మార్పుతోనే పరిష్కారం సాధ్యం. సహజ సిద్ధంగా లభించే నిద్రను ఆస్వాధించండి. చక్కటి ఆరోగ్యంతో జీవించండి. నిద్రలేమి సమస్య తీవ్రత ఎక్కువగా ఉంటే దగ్గరలోని సైకాలజిస్ట్ ద్వారా కాగ్నిటివ్ బిహేవియరల్ థెరఫీ (సి.బి.టి.) చికిత్స ద్వారా నిద్రలేమి సమస్యను అధిగమించవచ్చు.

డా. అట్ల శ్రీనివాస్ రెడ్డి
జాతీయ అధ్యక్షుడు
అసోసియేషన్ ఆఫ్ రిహాబిలిటేషన్
సైకాలజిస్ట్ అండ్ ప్రొఫెషనల్స్ ఇండియా
970393532



## ఈవారం కథ

### మోసం

కృష్ణా పురం అనే ఊరిలో చాలా తక్కువ మంది విద్యావేత్తలు, వాళ్ళు ఊరు విడిచి పట్నం లో కాపురం పెట్టారు. ఇక ఉన్న కొద్ది మంది రైతులకు అక్షర జ్ఞానం లేదు. ఏది చెప్పినా నమ్మే రకం. ఆ ఊరి లో శివయ్య కుమారుడు కుమార్ పట్నం లో డిగ్రీ చదువుతున్నాడు. ముందు నుంచి కుమార్ జనవిజ్ఞాన వేదికలో సభ్యుడిగా ఉంటూ బాబాలు, స్వాములు చేసే మోసాలు, అవి గుడ్డి గా నమ్మి ఎంతోమంది ప్రజలు నమ్మి మొసపోయే వారిని చైతన్యం చేసేవాడు.

కృష్ణాపురంలో ఉగాది బాగా జరుగుతుంది. ఎక్కడ నుంచో వివిధ వ్యవసాయపు పని ముట్లు తెచ్చి అమ్ముతుంటారు. వినోద ప్రదర్శనలు మాములే. ఆ ఊరికి అడుగుపెట్టాడు ఓ బాబా నుదుట పెద్దబొట్టు, గుబురు గడ్డం, కాషాయ వస్త్రాలు ధరించి వచ్చి రాని జ్యోతిష్యమ్ చెప్పి డబ్బు గడించే వాడు. పండుగ వెళ్ళిన ఆ బాబా వెళ్ళలేదు. తన దగ్గరకు వచ్చే వాళ్లకు"మీ ఊళ్ళో చెరుపు ఉంది, ఓ రెండు వేలు ప్రతి ఒక్కరు ఇచ్చుకుంటే పోతుంది "అనే వాడు. ప్రజలు భయపడి "అదేదో మీరే వెళ్లగొట్టండి "అనేవారు భయంగా. అతను గడ్డం సవరించుకుని "నేను ఇప్పుడు ఓ టెంకాయ కొడతా అందులో నుంచి పూలు, పసుపు, కుంకుమ వస్తే చెరుపు పోయినట్లు "అన్నాడు. ప్రజలు చేతులు కట్టుకుని "అలాగే స్వాములు "అన్నారు. అతను ముందే సిద్ధం చేసుకున్న టెంకాయ పగుల కొట్టాడు. ఆచ్చర్యం టెంకాయలో పూలు, పసుపు, కుంకుమ వచ్చేసరికి "దండాలు స్వాములు "అని అందరూ సాష్టాంగ నమస్కారాలు చేశారు. ప్రతి ఒక్కరితో రెండు వేలు వసూలు చేశాడు. ఇలా అతని వ్యాపారం బాగా సాగటం అమాయక ప్రజలు మోసపోవటం జరుగుతోంది. ఇది కుమార్ కు తెలిసింది. వెంటనే తన ఊరికి బయలుదేరాడు. ఒక వేప చెట్టు కింద ఆ బాబా ఏదో చెబుతుంటే ఆసక్తి గా వింటున్నారు ప్రజలు,ప్రక్కనే నక్కి వింటున్నాడు కుమార్."మీ పంటలు బాగా పండాలి అంటే ఒక్కొక్కరు ఐదు వేలు ఇవ్వాలి, ఇక మీ చేలో బంగారమే "అన్నాడు. అందరూ డబ్బులు బాబా ముందు పెట్టి నమస్కారం చేసుకుంటున్నారు. శివయ్య డబ్బు ఇవ్వలేదని గ్రహించాడు బాబా వెంటనే ఓ టెంకాయ కొట్టాడు. అందులో ఏమి లేవు."చూశారా మీలో ఒకరు డబ్బు ఇవ్వలేదు అందుకనే టెంకాయలో పూలు, పసుపు, కుంకుమ లేవు. ఆ వ్యక్తి డబ్బు ఇస్తే మరో టెంకాయలో అన్నీ ఉంటాయి "అనగానే శివయ్య చేతులు కట్టుకుని "నా దగ్గర లేవు స్వామి "అన్నాడు. "లేకపోతే ఏం రేపు ఇవ్వు "అని టెంకాయ కొట్టాడు. దానిలో పూలు వచ్చేసరికి "నీ మాట నమ్మకం కలిగింది, రేపు డబ్బు ఇవ్వు నీ చేలో బంగారమే "అన్నాడు. అది చూసి కుమార్ తన తండ్రి మోసపోకూడదు, ఆ మాటకు వస్తే ఊరి ప్రజలు ఎవ్వరూ మోసపోకూడదు అనుకుని, ఎంత మోసం చేస్తున్నాడు అమాయక ప్రజలను ఓ ఉపాయం ఆలోచించి తండ్రిని, ఊరి ప్రజలను వెంట బెట్టుకుని బాబా దగ్గరకు వెళ్ళాడు. "ఐదు వేలు తెచ్చావా "అన్నాడు. శివయ్య తల ఊపి "ఇదిగో స్వామి "అంటూ చేతిలో పెట్టాడు. కుమార్ తన దగ్గర ఉన్న టెంకాయ చూపించి "ఇది కొట్టండి "అన్నాడు. "అందులో ఏముందిరా, ఇది చూడు మహాత్తు గలది అని తన దగ్గర ఉన్న టెంకాయ కొట్టాడు. అందులో పూలు వచ్చేసరికి బిగ్గరగా నవ్వాడు. కుమార్ తన సంచి లో నుంచి మరో టెంకాయ తీసి "స్వామి నేను కూడా ఇందులో పూలు తెప్పిస్తాను అని ఏవో మంత్రాలు చదువుతున్నట్లు నటించ సాగాడు. "అందులో ఏముంటుందిరా నీళ్ళు తప్పా "అని గడ్డం సవరించుకున్నాడు. " చూడు స్వామి ఇందులో పూలు వస్తే ఈ ఊరు విడిచి, వాళ్ళ దగ్గర తీసుకున్న డబ్బు నువ్వు ఇవ్వాలి టెంకాయలో పూలు రాకపోతే ఈ ప్రజలే నీకు రెట్టింపు డబ్బులు ఇస్తారు "అని "జై మంత్రకాళి " అంటూ టెంకాయ కొట్టాడు. అది చూసి ఊరి ప్రజలు అందరూ ఒకరి ముఖాలు ఒకరు చూసుకున్నారు. బాబా మోములో నెత్తురు చుక్క లేదు. కుమార్ ఆ దొంగ స్వామి జుట్టు పట్టుకుని "ఇంత కాలం మీ అమాయకత్వం తో మిమ్ముసు దోచుకున్నాడు. టెంకాయలో మనం కూడా పూలు, పసుపు, కుంకుమ తెప్పించవచ్చు, అనగానే ప్రజలందరూ ఎలాగ అని గుస, గుస లాడుకుంటున్నారు. "ఇదిగో చూడండి అని ఓ టెంకాయను ప్రాక్టీకల్ గా చేసి చూపించాడు. ప్రజలందరూ నోరువెళ్లబెట్టారు. ఆ నకిలీ స్వామిని పోలీసులకు అప్పగించారు."ఇంకెప్పుడు ఇటువంటి మోసాలకు గురి కాకండి, మంత్రాలకు చింతకాయలు రాలవు. ఎక్కడా మోసపోవద్దు. మన కష్టాన్ని మనం నమ్ముకోవాలి "అన్నాడు. ఆరోజు నుంచి అందరూ కష్టపడి వారి చేలలో మంచి పంటలు పండించారు.

–కనుమ ఎల్లారెడ్డి, ,93915 23027.

# ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ జరిగేలా సహకరించాలి

## కౌంటింగ్ ఏజెంట్లను త్వరితగతిన నియమించుకోండి
## జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.జి.సృజన



**కర్నూలు, మేజర్ న్యూస్ ప్రతినిధి :** జూన్ నెల 4వ తేదీ జరిగే కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో ముగిసేలా రాజకీయ పార్టీలు సహకరించాలని, కౌంటింగ్ ఏజెంట్లను త్వరితగతిన నియమించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి డా.జి.సృజన కోరారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎన్నికల కౌంటింగ్, భద్రతా అంశాలపై అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జూన్ 4వ తేదిన రాయలసీమ యూనివర్సిటీలోని కౌంటింగ్ ప్రక్రియ కోసం ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. అభ్యర్థులు అన్ని కౌంటింగ్ హాలుకు వెళ్లి కౌంటింగ్ ప్రక్రియను చూసే విధంగా కూడా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. 4వ తేది ఉదయం 6:30. గంటలకు స్ట్రాంగ్ రూమ్ ఓపెన్ చేస్తామని, అందుకు ముందుగానే స్ట్రాంగ్ రూమ్ టీమ్ ఏజెంట్ల వివరాలు పోలీసు వారికి కూడా ఇస్తే రావడానికి ఇబ్బంది లేకుండా ఉంటుందన్నారు. పోస్టల్ బ్యాలెట్ బాక్సులు మొత్తం జిల్లా ఖజానా శాఖ స్ట్రాంగ్ రూమ్ లో ఉంచడం జరిగిందని, వాటిని 3వ తేది ఉదయం లైఫ్ సైన్సెస్ కౌంటింగ్ హాల్ దగ్గర ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ లో బాక్సులు ఉంచి సీల్ చేయడం జరుగుతుందని, సదరు తరలింపు, సీల్ ప్రక్రియలో అన్ని రాజకీయ పార్టీ ప్రతినిధులు అందరూ పాల్గొనాలన్నారు. కౌంటింగ్ కేంద్రం పరిసరాల్లోకి మొబైల్స్ అనుమతి లేదన్నారు. ఏజెంట్లు త్వరితగతిన గుర్తింపు కార్డులను తీసుకోవాలన్నారు. ఏజెంట్లు మాత్రం తప్పనిసరిగా గుర్తింపు కార్డు తీసుకోవాలన్నారు. కౌంటింగ్ పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలులో ఉంటుందని కలెక్టర్ రాజకీయ పార్టీ ప్రతినిధులకు గుర్తు



చేశారు. భద్రతకు సంబంధించి జూన్ 3వ తేది మధ్యాహ్నం నుంచి ఇతర జిల్లా వాసులు జిల్లాలో ఉండకూడదని అదే విధంగా ఇతర జిల్లాల నుంచి ఎవరు రాకుండా చూడాలన్నారు. ఆర్టీసీ బస్సులను నగర శివారులో నడపడం జరుగుతుందన్నారు. జిల్లా మొత్తం 144 సెక్షన్, 30 పోలీసు యాక్ట్ అమలులో ఉన్నందున అన్ని పార్టీ ఆఫీసుల వద్ద ప్రజలు గుంపులు గుంపులుగా ఉండకూడదని, ర్యాలీలు, ఊరేగింపులు చేయకూడదన్నారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెడితే కేసులు నమోదు చేస్తామని, ఫంక్షన్ హాళ్లు, లాడ్జీలను పోలీసుల అనుమతి లేకుండా ఎవ్వరికీ ఇవ్వకూడదన్నారు. నగర శివారులో 8 చెక్ పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందని, స్ట్రాంగ్ రూమ్ బయట నాలుగు అంచల భద్రత ఏర్పాటు చేయడంతో పాటు సీసీ కెమెరాల ద్వారా క్షుణ్ణంగా పర్యవేక్షిస్తున్నా మన్నారు.ఎవరైనా అల్లర్లు చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ మధుసూదన్ రావు, అభ్యర్థులు, రాజకీయ పార్టీ ప్రతినిధులు, ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ మురళీ తదితరులు పాల్గొన్నారు.

# 1531 మంది లబ్ధిదారుల ఇళ్ళ వద్దకే పింఛన్

## – 6661 మంది మండలంలో పింఛన్‌దారులు

**బండిఆత్మకూరు, రూరల్ మేజర్‌న్యూస్ :** బండిఆత్మకూరు మండల వ్యాప్తంగా 1531 మంది లబ్దిదారులకు ఇంటి వద్దకే జూన్ నెల పింఛన్ అధికారులు అందివ్వబోతున్నారు. సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు గత మూడు నెలల నుండి వివిధ రకాలుగా లబ్దిదారులకు పింఛన్లు అందజేస్తున్నారు. ఇందులో భాగంగా 3599 మంది పింఛన్‌దారులకు బ్యాంక్ అకౌంట్ల ద్వారా పింఛన్ సొమ్మును అందజేస్తున్నారు. బండిఆత్మకూరులో 242 మంది, ఏ.కోడూరు-114, బి.కోడూరు-72, భోజనం-76, చిన్నదేవళాపురం-84 ఈర్నపాడు-106, లింగాపురం-126, కడమలకాల్వ-134, నారాయణాపురం-48, పార్నపల్లి-171, పెద్దదేవళాపురం - 71, సంతజూటూరు - 77, శింగవరం-93, ఎర్రగుంట్ల - 127 మంది పింఛన్‌దారుల ఇళ్ళ వద్దకే వెళ్ళి పింఛన్ అందజేయబోతున్నారు. అనారోగ్య కారాణాల దృష్ట్యా, వృద్ధులు, వికలాంగులకు వెల్ఫేర్ అధికారులు పింఛన్ అందజేస్తారని మండల అధికారులు తెలిపారు. మిగిలిన పింఛన్‌దారులకు వారి ఖాతాలలో పింఛన్ అందజేస్తారని తెలిపారు.



పింఛన్‌దారుల (ఫైల్‌ఫోటో)

## శ్రీదత్తాత్రేయ స్వామి సన్నిధిలో
# ప్రత్యేక పూజలు చేసిన కోట్ల



శాలువా కప్పి కోట్లను ఆశీర్వదిస్తున్న అర్చకులు

**డోన్, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని ఉడుములపాడు గ్రామ పరిధిలోగల 44వ నెంబర్ జాతీయ రహదారి పక్కన ఉన్న శ్రీదత్తాత్రేయ స్వామి వారి ఆలయాన్ని గురువారం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి సందర్శించి, అనంతరం స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కోట్లకు ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారికి కోట్ల ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు కోట్లకు స్వామి తీర్థప్రసాదాలను అందించి, ఆశీర్వదించారు. అలాగే చంద్రబాబు సిఎం కావాలని, కోట్ల గెలుపొందాలని 56 రోజులుగా దత్త పారాయణం చేస్తున్న రామన్నదత్తను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట టిడిపి మండల అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులుయాదవ్, రాష్ట్ర కార్యదర్శులు వై.నాగేశ్వరరావుయాదవ్, వలసల రామకృష్ణ, బిజేపి జిల్లా కార్యదర్శి వడ్డె మహరాజ్, ఆర్మీ రామయ్య, టిడిపి ప్యాపిలి మండల అధ్యక్షులు గండికోట రామసుబ్బయ్య, టిడిపి నాయకులు ఓబులాపురం శేషిరెడ్డి, సీమ సుధాకర్‌రెడ్డి, భాస్కర్‌నాయుడు, జనసేన నాయకులు గడ్డం బ్రహ్మం, గోసానిపల్లె మల్లయ్య, తాడూరు రమణయ్యగౌడ్, అలేబాద్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# హత్యాయత్నం కేసులో ఏవీకి బెయిల్

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** ఈ నెల 14న ఆళ్ళగడ్డలో మాజీ మంత్రి అఖిలప్రియ బాడీగార్డు నిఖిల్‌పై జరిగిన హత్యాయత్నం కేసులో టీడీపీ సీనియర్ నేత ఏవీ సుబ్బారెడ్డికి రాష్ట్ర హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. పోలింగ్ ముగిసిన తర్వాత అర్ధరాత్రి భూమా అఖిలప్రియ స్వగృహం ఎదుట అఖిల్‌పై జరిగిన హత్యాయత్నం కేసులో పోలీసులు ఏవి సుబ్బారెడ్డిని నిందితుడిగా చేర్చి కేసు నమోదు చేశారు. ఇప్పటికే ఈ కేసులో రెండు విడతల్లో ఐదుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఏవి సుబ్బారెడ్డితోపాటు చంటి అనే ఇద్దరు పరారీలో ఉన్నట్లు పోలీసులు ప్రకటించారు. ఈ కేసులో హైకోర్టు యాంటి స్పెటరీ బెయిల్ మంజూరు చేసినట్లు ఏవి సుబ్బారెడ్డి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

# ఓట్ల లెక్కింపు కేంద్రాలలో ఏర్పాట్లు పూర్తి చేయండి

## – జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు




కౌంటింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న కలెక్టర్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్:** జూన్ 4వతేదీన నిర్వహించే సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు కేంద్రాలలో ఏర్పాట్లు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఓట్ల లెక్కింపు ప్రక్రియకు అవసరమైన ఏర్పాట్లు వేగవంతంగా పూర్తి చేయాలని ఆర్అండ్‌బీ ఎస్ఈ శ్రీధర్ రెడ్డిని ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ రూంను సందర్శించి సీసీ కెమెరాలతో కౌంటింగ్ కేంద్రాల వెబ్‌కాస్ట్‌ను పరిశీలిస్తూ నిరంతరం నిఘా ఉండాలని సిబ్బందికి ఆదేశించారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు. కౌంటింగ్ సెంటర్ వద్ద 144 సెక్షన్ అమలులో ఉన్నందు అభ్యర్థులు, ఏజెంట్లు మినహా ఇతరులను కౌంటింగ్ వద్దకు అనుమతించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి నియోజకవర్గానికి ఏర్పాటు చేసిన కౌంటింగ్ సెంటరులో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు.

# చేనేతపురిలో... చెత్తశుద్ధి

- మున్సిపల్ ప్రహరి గోడ వెంట వ్యాపారాలు
- ఎక్కడ చెత్త అక్కడే ..
- వాహనాల రాకపోకలకు అంతరాయం
- అధికారుల నోటికి పండ్లు, కొబ్బరి బొండాలు..?
- చోద్యం వెనకాల అసలు కథ ఇదా..!!

**ఎమ్మిగనూరు ప్రతినిధి, మేజర్ న్యూస్ :**

ఎమ్మిగనూరు పట్టణంలో శుభ్రత ఎక్కడ.. మొన్నటికి మొన్న తారకరామా కూరగాయల మార్కెట్లో నెలకొన్న అపరిశుభ్రత పట్టించుకోలేదు.. అక్కడ వ్యాపారు రోగాల బారిన పడ్డారు.. అలాగే మున్సిపల్ ప్రహరీ గోడ ప్రధాన రహదారి వెంట వ్యాపారాలను కొనసాగిస్తున్న పండ్లు, కొబ్బరి బోండాలు వారు వేసిన చెత్త ఎక్కడికక్కడే నిలిచిపోయింది.. దీంతో ప్రధాన రహదారి వైయస్సార్ కూడదలి నుండి మున్సిపల్ కార్యాలయం సర్కిల్ వరకు నెలకొన్న అక్రమ దుకాణాలు.. ఆ దుకాణాలు ఇబ్బంది పెడుతున్నాయి అనుకుంటే కుళ్ళి పరేసిన పండ్లు.. కొట్టి పారేసిన కొబ్బరి టెంకలు ఇంకా అపరిశుభ్రతను నెలకొల్పడమే కాక పాదచార్లను ఇబ్బంది కలిగిస్తున్నాయి... విషపురుగుల సంచారం ఎక్కువైంది.. సమీపంలోనే కళ్ళు కాళ్ళు, మూగ, చెవిటి లాంటి అంగవైకల్యం కలిగిన బాల బాలికలు ఉన్నారు.. ఆరోగ్యము ఎవరికి పట్టదా.. మున్సిపల్ కార్యాలయం వెనక రక్షత నీటి పథకము ఉంది వీరు వేసే కుళ్ళు పదార్థాలతో కంపోజ్ లో విష పురుగుల సంచారం అధికమైనది. ప్రధాన రహదారులన్నీ ఖాళీ చేయించి.. రోడ్డుపక్కన వ్యాపారాలు తొలగించిన మున్సిపల్ అధికారులు



కార్యాలయం పక్కనే ప్రహరీ గోడను అనుకొని ఉన్నపండ్లు, చాట్ బండారు దుకాణాలు, కొబ్బరి బోండాల వ్యాపారం ప్రజలకు ఇబ్బందిగా ఉన్న కొన సాగిస్తున్నారంటే పరిస్థితులు అర్థం కావడం లేదు.. కార్యాలయంలో పనిచేసే అధికారులకు నజరానాగా పండ్లు, కొబ్బరి బొండాలు, దినసరిగా చేరుతున్నాయన్న ఆరోపణలు బలంగా ఉన్నాయి.. ఈ వ్యాపారాల వెనుక ఇంత అసలు కథ ఉందా అన్నది ఆలోచన చేసే అంశంగా మారింది .ఇందుకు నిదర్శనంగా కూడా ఇటీవల మున్సిపల్ అధికారులు ప్రధాన జూనియర్ కాలేజీ ప్రహరి గోడకు ఉన్న కొన్ని వ్యాపారాలు ఉన్నాయి వాటిని జేసీబీ లతో ఎత్తివేయడం అసలైన అనుమానాలకు తావిస్తుంది.. ఎమ్మిగనూరు పట్టణంలోని



ప్రభుత్వ వైద్యశాల ఎదురుగా ఏళ్ల తరబడిగా ఉన్న కుటుంబాలను తొలగించిన మున్సిపల్ అధికారులు.. రాజకీయ నేతలు మున్సిపల్ ప్రహరీ గోడ వెంట ఉన్న వ్యాపారాలను ఎందుకు తొలగించడం లేదని పట్టణ ప్రజలు, ప్రజాసంఘాలు ప్రశ్నిస్తున్నాయి ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో చోటా నాయకులుఆ వ్యాపారుల వెనుక ఉండి అసలు కథను నడుపుతుంటారనిప్రధాన ఆరోపణ.. పట్టణ పరిపాలన కార్యాలయం చుట్టే చెత్తశుద్ధి ఉంటే.. పటంలో చిత్తశుద్ధిగా ఎలా పరిశుభ్రతను అందిస్తారని పట్టణ ప్రజలు వాపోతున్నారు.. ప్రభుత్వాలేమోచెత్త పన్ను అంటూ మున్సిపల్ ఆదాయాన్ని పెంచితే.. దాన్ని పట్టించుకోకుండా చెత్త చేనేతపురిగా ఎమ్మిగనూరులో నిలిపారు అన్నదానిలో కంటికి అద్దంలో కనిపిస్తుంది.